నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 29 నవంబర్ 2024 16 పేజీలు



## సమాజంలో అందరూ చదువుకోవాలనే
# ఆలోచన ఉన్న వ్యక్తి ఫూలే

### - రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య చిగురుమామిడి**

సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి ఫూలే అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండలం సుంధరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల (మిగతా 2లో)



## 27 రోజుల్లో రూ. 18 వేల కోట్లు
# రుణమాఫీ చేశాం

- పోసానిపేట, సిరికొండ గ్రామాలకు సబ్ స్టేషన్ మంజూరు
- మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అందరు కృషి చేయాలి
- కష్ట పడిన వారికి తగిన అవకాశాలు వస్తాయి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కథలాపూర్** 2లో



## నాణ్యమైన ఆహారాన్ని
# విద్యార్థులకు అందించాలి

- పదిహేడు తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి
- కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ వంద శాతం పూర్తి చేయాలి
- మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య మంథని రూరల్**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కింద నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో గురువారం విస్తృతంగా పర్యటించారు. మంథని మండలంలోని నాగారం పి.పి.సి, కన్నాల పి.పి.సి ,గుంజపడుగు పి.పి. సి, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ , చిల్లపల్లి ఐ .కే. పి. గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం పదిహేడు శాతం రాగానే (మిగతా 2లో)



## ప్రతి కేసులో
# క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

2లో

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



- గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా
- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు.
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

## పిల్లలు లేని దంపతులు
# చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలి

2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్ శిశుగృహ నుండి నలుగురు శిశువుల దత్తత



# పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నలుగురు శిశువులను ఒకేరోజు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం ద్వారా ఇద్దరు మొగ, ఇద్దరు ఆడ శిశువులను దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. రక్త సంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలనుకునే వారు కూడా ఈ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిసిపిఓ పర్వీన్, పి.ఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, ఔట్ రీచ్ వర్కర్ రమేష్, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

**- బాల్య వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ**

బాల్య వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 10 తేదీ వరకు కరీంనగర్ జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలన ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాలని బాల్య వివాహాల నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, తహసీల్దార్లు సిడిపిఓలను ఆదేశించారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని, చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు, గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. .రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లు ఫ్లేక్స్ లు ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించే నిబంధనను అమలు చేయాలని సూచించారు. రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు, సిబ్బందికి ప్రశంశ ప్రోత్సాహకాలు అందించారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు , డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, రాములు , ఎస్ బి , ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, సి.ఐ లు రామ్ నరసింహారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, సురేష్ ఎస్.ఐ లు, డి సి ఆర్ బి , ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# 27 రోజుల్లో రూ 18 వేల కోట్ల రుణమాఫీ చేశాం

**సూర్య - కథలాపూర్**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 27 రోజుల్లోనే రైతుల కు రూ: 18వేల కోట్ల రుణ మాఫీ చేశామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రం లోని ఎస్ ఎస్ ఆర్ ఫక్షన్ హాల్ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంకు హాజరై మాట్లాడారు. ఆనాడు మన్మోహన్ సింగ్ ప్రధాని, వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్య మంత్రి గా ఉన్న సమా యంలో ఏకా కాలంలో రుణ మాఫీ చేశామని, ఈ ప్రజా ప్రభుత్వ పాలనలో ఏకా కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుం డా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు . గ్రామాల్లోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టలు కృషి చేయాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% వైస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత తమదే నని,రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే నని, రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలోని రైతులకు ఇబ్బంది కలగకుండా దళారులకు పాలు కాకూడ దని, ఐకేపీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలను లక్షధికారులను చేయాలని, ధాన్యంలో కొనుగోలు జరుగుతున్నట్లు తెలిపారు.రైతుల కోసం ఆనాడే వై ఎస్ఆర్ హయంలో ఎస్పీ వరద కెనాల్ నిర్మించారని, భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకున్నారని, వరద కాలువలో నిండు కుండల చేసింది రైతుల కోసమేనని , మిడ్ మనేరు , నాగార్జున సాగర్ డ్యాం, కడెం ప్రాజెక్టు నిర్మాణాలు కాంగ్రెస్ హయంలోనే నిర్మించినవని గుర్తు చేశారు. అనాడు రైతుల



కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ, నాడు నేడు రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని, సాంకేతిక కారణాలతో కొంతమందికి రుణమాఫీ కాలేదనీ , మిగతా రైతులకు రైతు పండుగ రోజు న వారికి కూడా మాఫీ చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ కమిషన్ వేయడం జరిగిందని వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించి రైతు లకు మేలైన వంగడాలు అందించేలా కృషి చేస్తామన్నారు. వచ్చే జనవరి నుండి రేషన్ షాపు ల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామని, రైతు పండించిన పంటకు సన్న రకాలకు 500 బోనస్ అందజేశం, వడ్లు కొనుగోలు జరిగిన వెంటనే 48 గంటల్లో జమ కావడం జరుగుతుంది. సూర మ్మ ప్రాజెక్టు పనులు నిమ్మరంగా సాగుతున్నా యని, ప్రాజెక్టును పూర్తి చేసి కుడి ఎడమ కాలు వల నిర్మాణాలు చేపట్టనుందని పేర్కొన్నారు. నేటి నుంచి మూడురోజుల మహబూబ్నగర్ లో వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రతి ఒక్కరు చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు హాజరుకావాలని అన్నారు, ప్రమాణ స్వీకారానికి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నుండి ఫంక్షనల్ వద్దకు ర్యాలీగా వెళ్లారు. అలాగే ర్యాలీలో వెళ్తూ ఇందిరమ్మ స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్య ంలో 2లక్షల తో ఏర్పాటు చేసిన పిండి వంటల తయారీ మహిళా ల వద్ద ఆగి పాలను పలకరిం చి గారెలు, సకినాలు రుచి చూసి అభినందించి గల్ఫ్ కార్మికులకు పార్శిల్ చేసి విక్రయించడం, ఇతర రాష్ట్రాలకు పంపించడం శుభం అని అన్నారు. అనంతరం నూతన పాలవర్గాన్ని సన్మానం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట కమిటీ పాలక వర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణ,వైస్ చైర్మన్ పులి శిరీష, డైరెక్టర్ లు జవ్వాజి చౌదరి, ఎం డి హాఫీజ్, మండలోజి నరేష్ చారి,చిటీ జగన్ రావు, కారం గంగాదర్, వాకిటి రాజ రెడ్డి, ఆకు ల శంకర్,లకవత్ రమేష్, పిడుగు జలపతి రెడ్డి, విజయ్ లతో మార్కెటింగ్ శాఖ ఎ డి. ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్ర మంలో టిపీసీసీ తొట్ల అంజయ్య, మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు చెదలు సత్యనారాయణ, వెలిచాల సత్యనారాయణ , రాష్ట్ర ఫిషర్మెన్ ప్రధా న కార్యదర్శి కల్లెడ గంగాధర్,రాష్ట్ర చేనేత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి హరిప్రసాద్, బైరా దేవ్ యాదవ్, వర్దినేని లింగరావు, కూన శ్రీనివాస్, ఊరుమడ్ల కృష్ణమ చారి, జవ్వాజి రవీందర్, మాజీ సర్పం చులు గడిలా గంగప్రసాద్, పిడుగు తిరుపతి రెడ్డి, ఎంజి రెడ్డి, అమెట ప్రేమ్ కుమా ర్, కలికోట సతీష్, మాల్యాల రాము, బజాజ్ మహేష్, మాట్టగజపు నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ లోక నర్సారెడ్డి , పంజాల సత్యనారాయణ, న్యావనంది శేఖర్,అంబటి రాధాకృష్ణ, ఎండీ రేహాన్, లౌద్య రాజేష్, దమ్మ తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారుల మధ్యాహ్న భోజనం పాఠశాలల్లోనే

**సూర్య మల్లాపూర్**



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఫుడ్ క్వాలిటీపై స్పెషల్ డ్రైవ్స్ చేపట్టాలని నిర్ణయించింది. మధ్యాహ్న భోజనం, త్రాగు నీరు, పాఠశాల పరిసరాలను అధికారులు తనిఖీ చేయనున్నారు. ఇకమీదట మండల అధికారులు మధ్యాహ్న భోజనం పాఠశాల్లోనే చేయాలని మానిటరింగ్ టీమ్గా తహసీ ల్దార్ వీర్ సింగ్, ఎంపిడివో జగదీష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎపిఎం దేవరాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, గిర్దావర్ సురేష్ కుమార్ లకు మండలంలోని 39 ప్రభుత్వ పాఠశాలను కేటాయించింది. ఈ మేరకు మండలంలోని కుస్తాపూర్ పాఠశాలలో మండల అధికారులు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ విద్యార్థులతో పాటు తిన్నారని సమాచారం. ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయాల్సి వున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

(మొదటి పేజి తరువాయి)

వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వంద శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కన్నాల, గుంజ పడుగు గ్రామాలలోని సెంటర్ లను గురువారం సాయంత్రం లోపు లిఫ్ట్ చేయాలనీ,వర్షం వస్తే ఇబ్బంది అవుతుంది కాబట్టి వెంటనే పంపాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాల న్నారు.మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పాఠశాలల్లో ఉన్న సరుకులను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్నం భోజనం కింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో అగ్రికల్చర్ ఏ.డి.అంజనీ,సిబ్బంది నరేష్, పద్మ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అందరూ చదువుకోవాలనే ఆలోచన ఉన్న వ్యక్తి ఫూలే

(మొదటి పేజి తరువాయి)

వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే వర్ధంతి సందర్భంగా మనమంతా ఒక ప్రతిజ్ఞ తీసుకోవాలి. మనం ఏం పని చేసిన మన ధర్మాన్ని నెరవేర్చాలి..జ్యోతిరావు ఫూలే నీ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కదలాలి అని అన్నారు.చదువు జ్ఞానాన్ని చదువు కుటుంబ ప్రగతిని మన వ్యవస్థకు బాగుంటది. అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.. సమయానికి తినాలి. ..ఇంటి పరిసరాల్లో అవసరానికి ఉపయోగపడే మొక్కలు నాటాలి..అందరిలో మార్పు రావాలి ఆయన తెచ్చిన సంస్కరణల వల్లే ఆయన విగ్రహాన్ని పెట్టుకున్నాం.. వారి ఆలోచన విధానం ముందుకు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్ర మంలో కరీంనగర్,సిద్దిపేట కలెక్టర్లు పమేలా సత్పతి,మను చౌదరి ,సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 29 నవంబర్ 2024




## గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలో నాన్యమైన ఆహారం అందించాలి

### - కంచర్ల రవి గౌడ్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ 100 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి పది రోజులు కూడా గడవలేదు,మళ్లీ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిందని,30 మంది విద్యార్థులు వాంతులు కడుపు నొప్పితో మహబూబ్ నగర్ జిల్లా దావఖానలో చేరేన దుస్థితి వచ్చిందని, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు,గురుకులాల్లో వరసగా ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు అవుతున్న ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదు.తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్న కనీస చర్యలకు ఉపక్రమించడం లేదు అని, విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలు నీటి మూటలే అయ్యాయి మాటలు తప్ప చేతలు లేని నిర్లక్ష్య తీరు వల్ల ఇంకా ఎంతమంది విద్యార్థులు ఆసుపత్రిక పాలు కావాలి, ఇంకెంత మంది విద్యార్థుల ప్రాణాలు బలి తీసుకుంటారని,వెంటనే ముఖ్యమంత్రి ఇలాంటి సంఘటనలకు కారణమైన వారిని ఉద్యోగాల నుండి తొలగించి సరైన శిక్ష వేయాలని,ఫుడ్ పాయిజన్ జరిగిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని,మళ్లీ ఇలాంటి సంఘటనలు పునావ్రతం కాకుండా అధికా రులతో సమీక్ష జరిపించి పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించాలని, లేనిపక్షంలో విద్యా ర్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, నవీన్,కోడం వెంకటేష్, ముద్దమ్ అనిల్ గౌడ్,రాహుల్,సామల సాయి, సంపత్, నిఖిల్, వినయ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి

### - బిఆర్ఏస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహరెడ్డి

**సూర్య,ఇల్లంతకుంట**



నేడు మానకొండూరు నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్ అల్గునూర్ చౌరాస్తాలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే దీక్షా ధీవస్ కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఏస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిఆర్ఏస్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 10:00గంటలకు అల్గునూర్ చౌరస్తాలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ హజరవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో మాట్లాడుతూ ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని, ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మీటింగ్ జరుగడం లేదని, రేవంత్‌రెడ్డి ప్రతి సభలో కేసీఆర్ స్మరణనే చేయడం తప్ప ఆయన ఏమి చేస్తాడో చెప్పడం లేదని విమర్శించారు. దీక్షా దివస్‌ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని అన్నారు. కేసీఆర్ దీక్ష చేయక పోతే తెలంగాణ వచ్చేదా అని ఒకసారి ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్, కేసీఆర్‌ను కనుమరుగు చేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పడకేసిందని, హామీలు నీటి మూటలయ్యాయని, వాటిపై ఎండగడతామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఓగ్గు నర్సయ్య యాదవ్,కట్ట వెంకట్ రెడ్డి,ఉడుతల వెంకటేశం,నాయకులు కే వి ఎన్ రెడ్డి,మీసర గండ్ల అనిల్ కుమార్,ఎంద్ర చందన్ పాల్గొన్నారు.

## స్వంత గ్రామం గర్జనపల్లి చేరుకున్నా ఆశీష్ మృతదేహం

### - ఆశిష్ మృతి పై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నిరసన

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని గర్జనపల్లి గ్రామానికి చెందిన ఇసంపల్లి ఆశిష్(19) గత నెలలో ఒకటో తెదిన లాల్సింగ్ తాండాలో గాయాలతో పడి ఉండంతో కటుంబ సభ్యులు హాస్పిటల్‌కి తరలించారు ఆశిష్ మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ప్రజాసంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ప్రజాసంఘాల నాయకుడు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆశిష్ మృతి పై త్వరగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## సరైన వసతులు కల్పించాలని రోడ్ ఎక్కిన విద్యార్థులు

**సూర్య తంగళ్లపల్లి**



జిల్లెల్ల గ్రామంలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో లెక్కకు మించి విద్యార్థులను చేర్చుకోవడం వల్ల తమకు హాస్టల్ వసతి సరిపోవడం లేదని ఆరోపిస్తూ వ్యవసాయ కళాశాల విద్యార్థులు రోడ్డెక్కారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ హాస్టల్ లో లెక్కకు మించి విద్యార్థులను చేర్చుకుంటున్నారని,దీంతో తమకు హాస్టల్ లో ఉండడం ఇబ్బందిగా మారిందని,వెంటనే అధికారులు స్పందించి తమ హాస్టల్ కష్టాలను తీర్చాలని విద్యార్థులు అధికారులను కోరారు.ఈ విషయంపై కళాశాల డీన్ శ్రీదేవిని వివరణ కోరగా విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినిల రక్షణ కొరకై విద్యార్థులను తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వసతి గదుల్లో ఉంచడం జరుగుతుందని,ఇది ప్రస్తుతానికి విద్యార్థులకు కాస్త ఇబ్బంది కలిగించినప్పటికీ, బాలికల భద్రతా చర్యల్లో భాగంగా తప్పనిసరి పరిణామమని, త్వరలోనే విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య బోయినపల్లి**



యువత గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోవాలని బి.ఎన్.రావు కోరారు.బోయినపల్లి శాఖ గ్రంధాలయంలో బి ఎన్ రావు ఫౌండేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను గ్రంథపాలకునికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బి.ఎన్.రావు ఫౌండేషన్ అధ్యక్షులు బి.ఎన్ రావు మాట్లాడుతూ బోయినపల్లి మండల కేంద్రాన్ని దత్తత తీసుకొని దశలవారీగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తానని తెలియజేశారు. గత కరోనా టైం నుంచి ఇప్పటివరకు ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహించి కీళ్లవాతంతో నడవలేక బాధపడుతున్న నిరుపేదలైన ఎంతోమంది పేద వారికి మా ఫౌండేషన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నట్టు తెలియజేశారు. అలాగే అదిలాబాద్, కరీంనగర్, జగిత్యాల్, సిరిసిల్ల జిల్లాలోని అన్ని పబ్లిక్ గ్రంథాలయాలకు పోటీ పరీక్షల పుస్తకాలను డొనేట్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బియన్ రావుతో పాటు ఫౌండేషన్ సభ్యులు బి గంగ, బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన గుంటి శంకర్, కన్నం రాజు, మాడిశెట్టి శ్రీనివాస్ నరేందర్, పెగ్గర్ల మహేందర్, లింగంపల్లి బాబు, కమటం కృష్ణవంశీ, ధరణి, కృష్ణవేణి, పాఠకులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా కార్తీక వనభోజనాలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి గ్రామ రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆవరణలో, రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించిన విధంగా కార్తీకమాసంలో తులసీ దామోదరుల కళ్యాణం నిర్వహించి కార్తీక వనభోజనాలు నిర్వహించారు.ఇందులో రామాలయం మిత్ర కమిటీ,భజన మండలి సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యాలు

### - ఈఎస్ఐ హాస్పిటల్ ను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి
### - సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి

**సూర్య కోనరావుపేట**



బీడీ కార్మికుల శ్రమను యాజమాన్యాలు దోపిడీ చేస్తున్నాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం కనగర్తిలో గురువారం బీడీ కార్మికులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా బీడీ కార్మికులన శ్రమ దోపిడీకి గురిచేస్తున్న యాజమాన్యాలు ఆకు తంబాకు పేరిట దోపిడీ చేస్తూ తూకంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కార్మికులను ఇబ్బందులు పెడుతూ శ్రమను దోచుకుంటు బీడీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. బీడీ కార్మికులకు పక్షాన పోరాటం చేసేందుకు సిఐటియు ఉందని అన్నారు. అర్హులైన బీడీ కార్మికులందరికీ బీడీ పెన్షన్లు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు బీడీ కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగిందని కానీ అది కార్మికులకు పూర్తిస్థాయిలో అందుబాటులో లేదన్నారు.కార్మికులకు అందుబాటులో వైద్య సేవలు అందేలా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎల్ జ్యోతి, లావణ్య, వి తార, లావణ్య, పద్మ, గంగవ్వ లచ్చువ్వ, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి హమీద్ బియ్యం వితరణ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం న్యూ హనుమాన్ నగర్ కాలనీకి చెందిన మండ్ల స్వరూప అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మరణించింది. వీరికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ 25 కేజీల బియ్యాన్ని కుటుంబానికి అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. అధైర్య పడొద్దని కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్, నాయకులు బంగ్లా రాజు గౌడ్, జంగం రాజు, రాజశేఖర్‌లు ఉన్నారు.

## అహల్యబాయి హెూల్కర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



18వ శతాబ్దంలోనే మహిళా సాధికారత కోసం కృషి చేసిన ధీర వనిత లోక మాత అహల్య బాయి హెూల్కర్ అని అఖిల భారత సమరసత కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ జీ అన్నారు. అహల్య బాయి 300వ జన్మ దినం సందర్భంగా సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో సిరిసిల్లలో ఆమె జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరణ జరిగింది.సంవత్సరం పాటు అన్ని విద్యాసంస్థలతో పాటు అన్ని వర్గాల్లో ఆమె చేసిన ఘన కార్యాలను ప్రచారం చేయాలని నిర్ణయించారు.చేనేత కార్మికులకు శిక్షణ ఇప్పించి,బ్రిటిష్ పాలకుల అధిపత్యాన్ని ఎదిరించి,నూతన డైజాయిన్ లతో మహేశ్వరం చీరలు ఉత్పత్తి చేయించి,అన్ని ప్రాంతాలకు ఎగుమతి చేసి,వేలాది నేత కార్మికుల ఉపాధిని ప్రోత్సహించిందని గుర్తు చేశారు.రైతులు పండించిన పంటలను దేశంలో ఎక్కడైనా అమ్ముకోవడానికి అవకాశం కల్పించిందని,ఇండోర్ మహారాణిగా 33 సంవత్సరాల పాలనలో ప్రజల అవసరాలు తీర్చిందని,నూతన ఆయుధ కర్మాగారం మహిళా సైన్యం ఏర్పాటు చేసి, శత్రువుల నుండి దేశాన్ని కాపాడిందని అన్నారు. అందువల్ల ఆమె ఘన కీర్తిని సంవత్సరం పొడుగునా రాష్ట్ర నలుమూలల ప్రచారం చేయడానికి సమరసత వేదిక కంకణం కట్టుకున్నదని అప్పాల ప్రసాద్ జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ బాబు,భాస్కర్,కోడెం రవి,రమేష్ చారి,దావు సంతోష్,పవన్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే వర్థంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని శాతవాహన యూనివర్సిటీ దగ్గర ఉన్న మహాత్మ జ్యోతి బాపూలే 134 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆర్టిఐ (సమాచార హక్కు విజ్ఞాన సమితి) రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

## కార్మికులు ఒత్తిడి నుండి రిలీఫ్ కోసం ఆర్టీసీ వినూత్న కార్యక్రమాలు

### - జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత

**సూర్య జగిత్యాల**



ఆర్టీసీలో పనిచేసే డ్రైవర్లు, కండక్టర్లు, మెకానికల్, ఇతర సిబ్బంది విధుల్లో భాగంగా నిత్యం ఒత్తిడికి లోనవుతారని దాన్నుండి రిలీఫ్ కోసం ఆర్టీసీ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేపట్టిందని జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ జి.సునీత అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు గురువారం జగిత్యాల డిపోలో మేనేజర్ సునిత ఆధ్వర్యంలో డిపో ప్రాంగణంలో ఆర్టీసీ కార్మికులకు కార్తీకమాసం వన భోజన కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా ఆట, పాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం సునీత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఎండి ఆదేశాలతో అన్ని బస్ డిపోల్లో సిబ్బంది కోసం వనభోజన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జీవితంలో బిజీగా ఉంటూ ఒత్తిడికి లోనవుతున్న ఆర్టీసీ కార్మికులు కుటుంబ సభ్యులతో వనబోజనాల పేరిట ఒకచోట కలిసి భోజనం చేయడంతో పాటు కష్ట, సుఖాల గూర్చి చర్చించుకొవడం కొంత రిలీఫ్ ఇస్తుందని డీఎం పేర్కొన్నారు. కార్మికులతో పాటు మహిళా సిబ్బంది కూడా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట, పాటలతో రోజంతా ఉల్లాసంగా గడిపారని అన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా మానసికొల్లాసం కలుగుతుందని రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది పనిచేస్తారని చెబుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఎం సునీత కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు డిఎం జి. సునీత స్వయంగా అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఆఫీస్ సూపర్డెంట్ జగదీశ్వరి, మెయింటెనెన్స్ ఇంచార్జ్ విజయ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, అద్దె బస్సుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,ఆర్టీ ఏ సభ్యులు మాదాడి సుధాకర రావు,పట్టణ అద్దె బస్సుల అసోసియేషన్ అధ్యక్షులు రామారావు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికల్, సెక్యూరిటీ, సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలన్నీ హాంఫట్

### - బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలలో ఒక మహాలక్ష్మి పథకం తప్ప మిగిలిన ఐదు పథకాలు అమలుకు నోచుకోలేదని హామీలన్నీ హాంఫట్ అయ్యాయని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ వైఫల్యాలపై ఛార్జ్ షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని ఎన్నికల తెరిపిస్తామని మాట ఇచ్చారని కానీ ఇంత వరకు దాని ఊసే లేదన్నారు రైతు భరోసా, రైతు బీమా ఇప్పటివరకు అమలు కాలేదని ప్రతి మహిళకు 2 వేల ఐదు వందల చేయూత పథకం, కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా అదనంగా ఇస్తామన్న తులం బంగారం ఇంత వరకు ఇవ్వడం లేదన్నారు.నిరుద్యోగ యువతకు భృతి 3 వేల 16 రూపాయలు,ఉన్నత చదువులు చదివే విద్యార్థినిలకు స్కూటీ, ల్యాప్ టాప్ ఇవ్వలే దని, ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్‌లు లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆరోపించారు.ఆసరా, వృద్ధాప్య పెన్షన్లు పెంచి ఇస్తామన్న 4 వేల రూపాయలు ఇంతవరకు ఇవ్వలేదని హామీలు హాంఫట్ అయినయ్- గ్యారంటీలు గాయబైనవని లా అండ్ ఆర్డర్ అదుపు తప్పి అరాచక శక్తులు విజృంభిస్తు న్నాయని, విద్యావ్యవస్థ అధ్వాన్నమై గురుకులాలు గోసపడుతున్నాయని. ఆరోగ్య శాఖ పడ కేసింది దవాఖానాలకు నిధుల కొరత వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అధ్వనమైన పాలనను కొనసాగిస్తున్నదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఌవేశంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాద గిరి బాబు, బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, బిజేవై ఎం పట్టణ అధ్యక్షులు సుంకేట విజయ్, బిజేవై ఎం జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్, కార్య వర్గ సభ్యులు రమేశ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి మాత్రమే

### - మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగని రాందాస్ ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది ఒక మజిలీ అని, నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని అందరి మన్ననలు పొందటం అదృష్టం అని అన్నారు. పదవి విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమేనని సమాజ సేవ చేయడానికి కాదని ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఒక్కరు సామాజిక సేవలో పాలుపంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సారార్ కళాశాల ఉపన్యాసకులు డాక్టర్ పడాల తిరుపతి,పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షులు బోయినపెల్లి ఆనందరావు,ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి, పోపా మండల అధ్యక్షులు ఎలిగేటి రాజ కిషోర్, గుట్ట సత్యనారాయణ, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, కన్నవేణి మల్లారెడ్డి,రాపర్తి నర్సయ్య, అంతడుపుల గంగారాజం, దొంతి సతీష్, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు,మాజీ సర్పంచ్ స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ బొప్పారపు మానస,ఉపాధ్యాయులు బెజ్జంకి హరిక్రిష్ణ, కడకుంట్ల అభయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - అదనపు కలెక్టర్ బి. ఎస్. లత

**సూర్య పెగడపల్లి**



ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రం లోని జిల్లా ప్రజా పరిషత్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను గురువారం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్నం భోజన పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు.సరియైన భోజనం, గుడ్లు అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. శుచి, శుభ్రత, నాణ్యతతో భోజనం వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ బి రాజశేఖర్, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు లింగంపల్లి లచ్చయ్య, శ్రవణ్ కుమార్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంను తనిఖీ చేసిన తహసిల్దార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం జగిత్యాల అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మధ్యాహ్న భోజనం స్టాక్ రిజిస్టర్, టెస్ట్ రిజిస్టర్లలను బియ్యం నిల్వలను కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, వంట పాత్రలను, వాషింగ్ ఏరియాను తనిఖీ చేశారు. రోజు మెనూ ప్రకారం వంట చేస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు ఉపాధ్యాయులు సూర్య ప్రకాశ్, విద్యాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఈ నెల 16,17,18 తేదీలలో జమ్మూ అండ్ కాశ్మీర్‌లో జరిగిన జాతీయ స్థాయి పెన్కాక్ సైలట్ మార్షల్ ఆర్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జె.రుద్వేద్,కృష్ణ, సిల్వర్ మెడల్, బి.రుత్విక్ బ్రాంజ్ మెడల్ సాధించారు. వీరిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అలాగే వారిని తీర్చిదిద్దిన పాఠశాల యాజమాన్యంను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు, కరాటే మాస్టర్లు కనుక ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలి

**సూర్య జగిత్యాల**



ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురుకుల సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికాహారమైన భోజనం పెట్టాలని జగిత్యాల కలెక్టరేట్ వద్ద గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడం వలన ఫుడ్ పాయిజన్ కావడం జరుగుతుంది దీనివలన విద్యార్థులు అనారోగ్యం గురవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది అన్నారు. నాణ్యమైన భోజనం అందించడం కోసం కూరగాయలు నూనె సరుకులు నాణ్యమైన అందించాలి కానీ కాంట్రాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి నాసిరకం అందిస్తున్న పరిస్థితి కనిపిస్తుంది చాలా ఘటనలు జరుగుతున్న అధికారులు ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు అన్నారు. అదేవిధంగా వాంకిడి పాఠశాల విద్యార్థి మృతికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ నాయకులు రాహుల్, వరుణ్, వినయ్, రాహుల్, అరవింద్, శివప్రసాద్, ప్రశాంత్, సుశిత్, అక్షయ్ పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను రాయికల్ తహసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న భోజనం వసతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. నరసరావు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను స్నాక్స్ తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వీరి వెంట ఆర్ఐ దేవదాసు, గ్రామ నాయకులు ఆత్రం భీర్ష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ లేని ప్రైవేట్ హాస్టల్ భవనాల్లో
# ఆడపిల్లలను ఉంచి వారి భవిష్యత్తును కాలరాయద్దు

**- పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి**

**సూర్య మంథని**



రక్షణ లేని ప్రైవేట్ హాస్టల్ భవనాల్లో ఆడపిల్లలను ఉంచి వారి భవిష్యత్తు ను కాలరాయొద్దని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు చంద్రపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బిజెపి కార్యాలయం మంథని లో జరిగిన సమావేశం లో, మంథని లోని ఒక ప్రైవేటు భవనంలో గవర్నమెంట్ ఎస్సీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ లో ఉంటున్న 15 ఏళ్ల మైనర్ బాలికను అదే హాస్టల్లో గవర్నమెంట్ రిక్రూట్ చేసిన వంట మనిషి ఆ అమ్మాయికి డబ్బులు ఆశ చూపించి మాయవ నాటలతో సభ్య సమాజం తలదించు కునే విధంగా ఆ బాలిక వద్ద అసభ్యకరంగా ప్రవర్తించి, ఒక మాఫియా ముఠాకు బాలిక వ్యక్తిగత చిత్రాలను పంపించిన ఘటన చాలా దురదృష్టకరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆరోపి ంచారు. తెలంగాణ లో రెండో ముఖ్య మంత్రి గా చెలామణి అవుతున్న మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రం మంథని లో జరగడం చాలా సిగ్గుచేటని అన్నారు. అంతేకాకుండా ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ పక్కా భవనాలు ఎందుకు కట్టించలేదని, ప్రైవేట్ భవనాలలో ఆడపిల్లలను ఉంచి వారి జీవితాలతో ఆడుకోవద్దని, ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా సరైన ఇన్చార్జిలను నియమించకుండా తూతూ మంత్రం గా ప్రభుత్వం కొనసాగిస్తున్నారన్నారు. మరి ఇలాంటి దుర్ఘటనకు పాల్పడినటువంటి బాధ్యులను ఇప్పటివరకు ఎందుకు పట్టుకోలేదని ఈ సంఘటనకు అలసత్వం ప్రదర్శించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి వారిపై వెంటనే చెర్యలుతీసుకొని దీని వెనకాల నడుస్తున్న మాఫియా ముఠాను పూర్తిగా అరెస్టు చేయాలని, ఎస్సీ, ఎస్టి ఆడపిల్లల సౌకర్యార్థం కొరకు పక్క భవనాలు నిర్మించి సరైన భద్రత కల్పించే వారి తల్లిదండ్రుల్లో ధైర్యం నింపాలని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మంథని మున్సిపల్ పరిధిలో జరుగుతున్న రోడ్డు నిర్మాణాలలో అండర్ డ్రైనేజీ సిస్టం పూర్తిగా కనుమరుగైందని కేవలం కొన్ని ఏరియాలలో మాత్రమే సెంట్రల్ డ్రైనేజీ సిస్టంను నిర్మించడం ఏంటని, మున్సిపల్ పరిధిలో అన్ని ఏరియాలలో సెంట్రల్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలని నియమ నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టర్లు, నాయకులు కాసులకు కక్కుర్తి పడి మంథని అభివృద్ధిని కాల రాస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశం అనంతరం మహా త్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పి ంచారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్, కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ బోగొజు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి పోతర వేణి క్రాంతి కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్ మరియు నాయకులు వొజ్జల మురళీకృష్ణ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

**- మంథనిలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు**

**సూర్య మంథని**



అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. గురువారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రప టానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి నారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని మతాలు, కులాల ప్రజలను చేర్చుకొని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే భారతదేశంలో బాలికల కోసం పూణేలో 1848లో ఒక పాఠశాలను ప్రారంభించారని అన్నారు. అంతేగాకుండా విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని అన్నారు. జ్యోతిరావు పూలేకు చిన్నప్పటి నుంచి శివాజి అంటే అభిమానం ఎక్కువని శివాజి, జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం వల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగ రావు, అజీంఖాన్, గొటికారి కిషన్, బూడిద శంకర్, మంథని సత్యనారాయణ, అక్కపాక సదయ్య, ఉడుత పర్వతాల్ యాదవ్, దొరగొర్ల శ్రీనివాస్, అయిలి శ్రీనివాస్, కాసిపేట సాంబ య్య, మంథని శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, జనగామ సదువలి, కావేటి సమ్మయ్య, మాసిరెడ్డి రాజిరెడ్డి, అక్కపాక సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం పుట్టపాక గ్రామం ఐకెపి సెంటర్ వద్ద గ్రామ శాఖ అధ్యక్షులు చాట్లపల్లి సంతోష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రావణ్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటలకి ఐదు వందల బోనస్ ఇచ్చినందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి,రాష్ట్ర ఐటీ పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, జనగామ నరసింగరావు,ఐలి శ్రీనివాస్,ఎరుకల ప్రవీణ్,మంథని సత్యం మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, రైతుబంధు అని చెప్పి అసలు రైతుల కన్నా గుట్టలకు ప్లాట్లకు రోడ్లకు రైతుబంధు డబ్బులు వృధాగా ఖర్చు చేశారని,ఖజానా మొత్తం ఖాళీ చేశారని అన్నారు. రైతులకు ఎన్నికల ముందు హామీలలో భాగంగా రైతు భరోసా పేరిట రైతులకు సన్న వడ్లు పండించిన సన్నకారు చిన్నకారు రైతులందరికీ మేలు జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అమలు చేయడం జరిగిందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మాట ఇస్తే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రైతుబంధు రానున్నాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఉడుత పర్వతాలు యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని రాకేష్, మహిళా నాయకురాలు హుస్సేన్ బి,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక లక్ష్మణ్, గణేష్, క్రాంతి,సురేష్,మోహన్,సదవలి, రంజిత్,విజయ్ గ్రామ రైతులు,నాయకులు,మహిళలు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల వ్యవసాయ బావిలో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిక్కుడు గోవిందమ్మ వ్యవసాయ బావి లో మృతదేహం ఉందని సమాచారం రాగా ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్న అందదా 35 నుండి 40 సంవత్స రాల మధ్య వయస్సు గల మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతుడు కాకి కలర్ స్వెటర్, బ్లూ జీన్స్ ధరించి ఉన్నాడని మృతుడి ప్యాంట్ జేబులో నంద్ కిషోర్ పేరుతో బీహార్ రాష్ట్రానికి చెందిన ఆధార్ కార్డు లభ్యమైనట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో సంచారం ఇవ్వాలని పెద్దపల్లి ఎస్ఐ లక్మన్ రావు కోరారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వరిగడ్డి ట్రాక్టర్ ట్రాలీ దగ్ధం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పరిధిలోని ఊషన్న పల్లెకు చెందిన ముస్కు రాయమల్లు వరిగడ్డి కట్టలు ట్రాక్టర్లు లో తీసుకువస్తుండగా గంగారం ఎస్సీ కాలనీ వద్ద విద్యుత్ 11 కెవి తీగలు కిందికి ఉండడంతో గడ్డి కట్టలు తీగలకు తలిగి షార్ట్ సర్క్యూట్ తో మంటలు లేచాయి. దీంతో గడ్డి పూర్తిగా కాలి ట్రాక్టర్ టైర్లు మంటల్లో కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు నష్టం వాటిని నట్టు బాధితులు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు.

# మంథని ఆర్టీసీ డిపోలో కార్తీక వనభోజనాలు

**సూర్య మంథని**



మంథని ఆర్టీసీ డిపోలో కార్తీక మాస వన భోజనాలు నిర్వహి ంచారు. గురువారం నాడు మంథని డిపో నందు జరిగిన మొదటి విడత వనభోజ నాలు కార్యక్రమం లో ఉద్యోగస్తులతో పాటు వారి యొక్క స్పోసెస్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భోజనాలతో పాటు వివిధ రకాల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది .ఇట్టి పోటీలలో గెలిచిన అభ్యర్థులకు డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ డి. ఏంజెల్, సూపరిండెంట్ ఎల్. అర్. రెడ్డి, సూపర్వైజర్లు, ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ మైనార్టీ గురుకుల రెసిడెనిషియల్ పాఠశాల ను అకస్మిఖ సందర్శన

**- మంథని డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్**

**సూర్య మంథని రూరల్**



మంథని మున్సిపాలిటీ పరిది లోని తెలం గాణ మైనార్టీ గురుకుల రెసిడెన్ని యల్ పాఠశాలను డివిజనల్ పంచాయతీ అధికారి కే.సతీష్ కుమార్ గురు వారం ఆకస్మికంగా సందర్శించారు. అలాగే మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో సర్వే డాటా ఎంట్రీ జరుగుతున్న పనితీరును పరిశీలించి ఎలాంటి తప్పులు దొరలకుండా సర్వే వివరాలను రోజుకు 50 కుటుంబాల వివరము లను కచ్చితంగా ఆన్లైన్లో నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్కు ఆదేశించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, భోజనతీరు ను పరిశీలించి విద్యార్థులకు పోషకాలతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను కోరారు. పాఠశాల స్టోర్ గదిలో నిల్వ ఉంచిన బియ్యాన్ని ఆహార నిల్వలను పరిశీలిం చి, ఎప్పటికప్పుడు పురుగు నివారణకు వేపాకును ఉపయోగించాలని, విద్యార్థులకు అందించే భోజన ఆహార పదార్థాలను వంట చేయుటకు ముందు నిరంతరం పరిశీలించాలని పాఠశాల ప్రిన్సిపాల్ ను కోరారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మూత్ర శాలలు,మరుగుదొడ్లను నిరంతరం శుభ్రం చేయించాలని కోరారు.

# లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 28 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 931 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ఐ.ఆర్.సి.ఎస్. జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటిలో 2 నూతన స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ లను 3 స్కానింగ్ కేంద్రాల రెన్యూవల్ కు సిఫారస్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లాస్ మహిళా సమైక్య అధ్యక్షురాలు సరస్వతి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ శ్రీరాములు, డెమో వెంకటేశ్వర్లు, పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ, సంబంధించిన అధికారులు పాల్గోన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కమిటీ నియామకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా ఎన్నికలు గురువారం స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలురీ శ్రీనివాస్ రావు, కార్యదర్శి సత్యనారాయణ, ఎలక్షన్ ఆఫీసర్ జగన్మోహన్ రావు అధ్యక్షతన ఏకగ్రీవంగా కరీంనగర్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం ఎన్నికలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన గెజిటెడ్ ఆఫీసర్లు హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోని సమస్యలను తీర్చే బాధ్యత ప్రభుత్వ పెద్దలపై ఉందని అదేవిధంగా సిపిఎస్ లాంటి గుదిబండను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అదే విధంగా జ్యోతిబాపులే వర్ధంతి సందర్భంగా నాయకులు వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ గారిని మరియు కార్యదర్శిగా ఏ.అరవింద్ రెడ్డి గారిని కోశాధి, కారిగా నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, వివిధ హోదాల్లో ఉన్న టీజీవో నాయకులు రామ కృష్ణ గౌడ్, శ్యామ్ పరమేశ్వర్ రెడ్డి, రవికుమార్, మామిడి రమేష్, సమర్సేన్, శ్రీనివాస్ రెడ్డి, లింగా రెడ్డి, విష్ణువర్ధన్, లక్ష్మి నరసింహ రావు, గడ్డం సుధాకర్, రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్ ,రాజేష్, భరద్వాజ్, కరుణాకర్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామస్వామి, కార్యదర్శి శంకర్ టీఎన్జీవోలు పాల్గొనడం జరిగింది.

## కంటి పరీక్షలు చేయించుకున్న వారికి పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



ఉచిత నేత్ర వైద్య శిబిరంలో శస్త్ర చికిత్సకు ఎంపికై ఆపరేషన్లు చేయించుకున్న పలువురిని జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి, గుడిపాటి సరితలు సందర్శించి పరామర్శించారు. ఇటీవల హుజురాబాద్ మండలం సింగాపూర్, ధర్మరాజు పల్లి గ్రామాలలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో చికిత్సలు జరిపించుకొని శస్త్ర చికిత్సకి ఎంపికైన పలువురికి గురువారం హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రిలో పలువురికి శస్త్ర చికిత్సలు జరిగాయి. శస్త్ర చికిత్సల అనంతరం వారిని బస్సుల్లో వారి వారి ఇంటికి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలు గురువారం హుజురాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చౌరస్తాలో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్, ఎస్ఐ యూసఫ్ అలీ, జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మహమ్మద్ ఖాలిక్ హుస్సేన్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి కమిటీ చైర్మన్ రొంటాల సుమన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి సదానందం, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, పట్టణ మహిళ అధ్యక్షురాలు యేముల పుష్పలత, సొల్లు సునీత, చందుపట్ల జనార్ధన్, వేల్పుల రత్నం, తులసి లక్ష్మణమూర్తి, మిడిదొడ్డి రాజు, కొలిపాక సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి దీక్ష దివాస్‌ను విజయవంతం చేయండి

**- మాజీ ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి**

**సూర్య, వీణవంక**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నేడు కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున చేపట్టనున్న దీక్ష దివాస్ కార్యక్రమంను విజయవంతం చేయాలని మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీణవంక మండలంలోని 26 గ్రామాలలో ఉన్నటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై, దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసిన ముస్లింలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలోని మణికంఠ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాదం(భిక్ష)ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం ద్వారా దారుల్ ఖైర్ సొసైటీ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్లు తెలిపారు.సొసైటీ సభ్యులు స్వయంగా స్వాములకు భోజనాన్ని వడ్డించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బోడిగే వెంకటేష్ గౌడ్ ముస్లింలు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డా.అబ్దుల్ ఖుద్దుస్, ముస్లిం సంఘం మండల పట్టణ అధ్యక్షుడు, మాజీ కో ఆప్షన్ మెంబర్ జహీర్, జామా మస్జీద్ అధ్యక్షుడు అబిద్ అలి, సయ్యద్ ఇర్ఫాన్ ఉల్ హాక్, మొహమ్మద్ రషీద్ అలీ హాసన్, షకీల్, జావీద్ ఖాన్, గౌసోద్దీన్, ఖాజా అలీ ఆలయ కమిటీ అధ్యక్షుడు బోడిగే వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు మునిగాల సుధాకర్ గౌడ్, బోడిగే వెంకన్న గౌడ్, ధర్మరాజ్, ఆలయ కమిటీ సభ్యులు కొత్తూరి శంకర్, పిట్టల మల్లేశం, చందు, కిట్టు గౌడ్, వడ్లకొండ శ్రీనివాస్ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## వార్డులలో పనులు పూర్తి చేయాలి

**- మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్**

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో మరి కొద్ది రోజుల్లో ప్రారంభమయ్యే ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా వార్డులలో ఉండే వార్డ్ ఆఫీసర్లు వార్డ్ కన్వీనర్ గా వ్యవహరించి, వార్డులలో ఉన్న ప్రతి సమస్యను గ్రహించి, వార్డులలో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, వార్డ్ ను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. గురువారం మున్సిపల్ వార్డు ఆఫీసుర్లు, జూనియర్ అసిస్టెంట్, రెవిన్యూ సిబ్బంది తోమున్సిపల్ చైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ ఆయజ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమం ప్రారంభించే ముందు వాణిజ్య ప్రాంతాల్లోని అన్ని చెత్త డబ్బాలను శుభ్రం చేయాలి. డ్రెయిన్లలో పూడిక తీయడం రేపటి నుండి ప్రారంభమవుతుందని, 30 నవంబర్, 2024 లోపు సిల్ట్ ఎత్తివేత పూర్తవుతుందన్నారు. స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి కళాకారులను గుర్తించడం జరుగుతుందని, డిసెంబర్ 01 వ తేది నుండి 9వ తేది వరకు నిర్వహించే కార్యక్రమంలో వారిని పాల్గొనడానికి సిద్ధంగా ఉంచాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు మునిసిపల్ సిబ్బందికి సెలవులు మంజూరు చేయబడవని వారు తెలిపారు. వాటితో పాటు మీ వార్డులలో ఇంటి పన్ను, నల్ల పన్ను వసూళ్ళు పూర్తి చేయాలని, ఇప్పటి వరకు 49% శాతం మాత్రమే అయిందని, మిగతా బిల్లుల వసూళ్ళు పూర్తి చేయాలనీ, మునిసిపల్ పరిదిలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను చెల్లించి, పట్టణ అభివృద్దికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ ఈ నరేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణిలతో పటు పలువురు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధితో భరోసా

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర**



పేద కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయక నిధి భరోసా నిస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గట్టుభూత్కూరు గ్రామానికి చెందిన బొల్లపత్తిని లక్ష్మికి రూ.1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం అందజేసి మాట్లాడారు. ప్రమాదాల వల్ల, అనారోగ్యంతో, బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.తమను ఆదుకున్న ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య, బైరిశెట్టి సంపత్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**సూర్య-మానకొండూర్**

మానకొండూరు మండలంలోని చెంజర్ల 33 / 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని చెంజర్ల, ఈదులగట్టపల్లి ,ఖాదర్ గూడెం, పెద్దూరుపల్లె, నిజాయితీ గూడెం గ్రామాలకు నేడు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నేషనల్ హైవే పనుల దృష్ట్యా, విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని చెంజర్ల సబ్ స్టేషన్ ఏఈ లక్ష్మణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను బామ్ సేఫ్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని ఇందిరా నగర్ లో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బామ్ సేఫ్ సీనియర్ నాయకులు దయ్య రాజారాం,సర్వేయర్ గంగా నర్సయ్య, బామ్ సేఫ్ జిల్లా నాయకులు నీరటి నరేందర్, బీసీ నాయకులు అల్లాడి శేఖర్,సోమిడి మహేం దర్,దయ్య రఘువీర్, తునికి చారి,బయ్యా బాలాచారందర్,మేకల శ్రీకాంత్, మ్యాకల ఉపేందర్,అచ్చ లింగం, పొట్ట కార్తీక్, చీమెల్లి శ్రీకర్ పాల్గొన్నారు.

## ప్రాణదాత గణేష్‌కు సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని నేషనల్ హాకర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత కటుకం గణేష్‌ను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రక్తదాన ఉద్యమాన్ని చేపట్టి కోరుట్ల పట్టణం పేరును నలు దిశలా వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తి గణేష్ అని ఇలాంటి కార్యక్రమాలను,మెరుగైన సేవలు మరెన్నోఅందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హాకర్ ఫెడరేషన్ అధ్యక్షులు షాహిద్ మొహమ్మద్ శైక్,ఉపాధ్యక్షులు అబ్దుల్ ముసవీర్,ఎండి అహ్మద్,శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, జాను పాల్గొన్నారు.

# అక్షరమే ఆయుధమని మహిళా సమాజాన్ని మేల్కొల్పిన మహాత్ముడు జ్యోతిరావు పూలే

## - సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతిని పురస్కరించుకొని గురువారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శాతవాహన యూనివర్సిటీ పూలే విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్ సంయుక్తంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు హాజరై జ్యోతిభాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్థితిగతులను మార్చిన వ్యక్తి, బహుజన పాఠశాలలను నెలకొల్పి, మహిళా అక్షరాస్యతకు బాటలు వేసిన మహాత్ముడు జ్యోతిబాపూలే. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సైతం పూలే స్ఫూర్తితో రాజ్యాంగం రూపొందించడం జరిగింది. నేడు ఆ మహాత్ముని వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ వద్ద గల జ్యోతిబాపూలే విగ్రహానికి పూనమాలు వేసిన సుధా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గారు కార్యక్రమానికి విచ్చేసిన పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకుల విజ్ఞప్తి మేరకు వచ్చే జయంతి కార్యక్రమంలోపల యూనివర్సిటీ పూలే విగ్రహ కూడలిని సుందరి కారణ చేపడతామని అందరికి సంబంధించి కార్యచరణ రూపొందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్, సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, ధన్నా సింగ్, వంగల విద్యాసాగర్, సాయిరి దేవన్న, రామిడి తిరుపతి రెడ్డి, పోరండ్ల రమేష్, గుండా మల్లేశం, బాలబద్రి శంకర్, హస్తపురం రమేష్, మాదాసు శ్రీనివాస్, పొలాస వాసు, పడిశెట్టి భూమయ్య, బత్తిని చంద్రయ్య గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, ఉరడి లత, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, హస్తపురం తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

# భగవతి చిన్నారుల క్షేత్ర సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భగవతి పాఠశాల చిన్నారులు వివిధ తరగతుల నుండి క్షేత్ర సందర్శన నిమి త్తం డీర్ పార్క్, రైల్వే స్టేషన్, పోస్ట్ ఆఫీస్ మరియు అగ్నిమాపక శాఖలను సందర్శించడం జరిగింది.విద్యార్థులకు కేవలం తరగతి గదులలో బోధననే కాకుండా బయటి ప్రపంచంలోని అనేక క్షేత్రాలను చూపించడం వలన వారిలోని ఆలోచనలు రేకెత్తించే విధంగా ఒకటి మరియు రెండవ తరగతి విద్యార్థులను డీర్ పార్కుకు తీసుకెళ్లగా చిన్నా రులు అక్కడి పరిసరాలను, పక్షులను గమనిస్తూ కేరింతలు మరియు ఆనందోత్సాహాలతో గడి పారు. అదే విధంగా మూడవ తరగతి విద్యా ర్థులకు బోధనలో భాగమైన రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్లి స్టేషన్ పరిధిలోని రైళ్లను, పరిసరాలను గమనించేలా ప్రోత్సహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని రైళ్ల రాకపోకల వివరాలను తెలుసుకున్నారు. నాలుగవ తరగతి విద్యార్థులను తపాలాశాఖకు తీసుకెళ్లగా అందు లోని వివిధ శాఖలు, ఉద్యోగస్తుల గురించి, వారు చేసే సేవల గురిం చి ఎంతో ఉత్సా హంగా అడిగి తెలుసుకున్నారు. ఐదవ తరగతి విద్యార్థులను అగ్నిమాపక శాఖకు సందర్శన నిమిత్తం తీసుకెళ్లగా అగ్నిమాపక శాఖ విధులను, కర్తవ్యాలను మరి యు అగ్ని మాపక వాహనం యొక్క వివరాలను గురించి తెలుసుకున్నారు. వివిధ శాఖల సందర్శనతో విద్యార్థులు ఎంతో ఆనందించగా వారికి అవగాహనతో పాటు ఆలోచనా విధానంలో కూడా ఎంతో అభివృద్ధి ఉంటుందని పాఠశాల చైర్మన్ బి. రమణా రావు తెలియజేశారు.







# గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

## - ఏబీవీపీ జిల్లా కన్వీనర్ విష్ణు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేర ఈ రోజు స్థానిక తెలంగాణ చౌక్ దగ్గర గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది. కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్‌ఐ ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు. వారు మృత్యుని జయించి బతికారు. ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది.ఈ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేడు ఈ ప్రభుత్వం విద్యార్థుల గురుంచి అసలు పట్టించుకోవడం లేదు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు. ఎక్కడైనా ఏమైనా సంఘటన జరిగితె అధికారులు అస్సలు స్పందించడం లేదు, అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి గారు ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని కోరుతున్నాము అని అన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బామండ్ల నందం, జిల్లా హాస్టల్స్ ఇంచార్జ్ అన్నాడి శ్రీ వర్ధన్, జోనల్ ఇన్చార్జులు అనిల్, విష్ణు, యోగేష్ నగర సంయుక్త కార్యదర్శి వంశీ, హరీష్, హరి ఓం, ఆకాష్, ప్రశాంత్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తిరుకవోలు రఘువీర్, కార్యదర్శి బీమా సాహెబ్‌లు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే కృషి ఫలితంగానే ఈరోజు అందరికీ విద్యా అందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# రైతు పండుగను విజయవంతం చేయండి

## - మార్కెట్ కార్యదర్శి మల్లేశం

**సూర్య జమ్మికుంట**



రాష్ట్ర ప్రభుత్వం శుక్ర శనివారాలలో మహబూబ్ నగర్‌లో ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న రైతు పండుగను విజయవంతం చేయాలని జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి మల్లేశం తెలిపారు. ఈ మేరకు ఫ్లెక్సీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట మార్కెట్ రైతుల సేవలో ముందంజలో ఉన్నదని తెలిపారు. 2023-24 సంవత్సరాలలో మార్కెట్ ఫీజు కింద 9,78,30,589 రూపాయల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. 2024-25 అక్టోబర్ వరకు 4,28,50,938 రూపాయల ఆదాయం లభించిందని అన్నారు. జమ్మికుంట మార్కెట్ పరిధిలో పత్తి మక్కలు ధాన్యము అపరాల క్రయ విక్రయాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్లో వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్లోని 741 మంది కార్మికులకు ఉచితంగా యూనిఫామ్ అందించామని మొదటిసారి జమ్మికుంట మార్కెట్ చైర్మన్‌గా దళిత మహిళకు అవకాశం వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజా పాలనలో భాగంగా జమ్మికుంట మార్కెట్ తరపున రైతులకు అత్యుత్తమ సేవలందించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్యదర్శి తెలిపారు.

# రాష్ట్ర స్థాయి జూనియర్ హ్యాండ్బాల్ పోటీలకు ఎంపికైనా కోరా పాఠశాల విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్లలోనీ రైసింగ్ ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ బాలుర, బాలికల సెలెక్షన్స్ ట్రైల్స్ నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలలో తగిన ప్రతిభ కనబరిచిన యోగేశ్వరి, సాయి శరణ్య నిజామాబాదులోనీ ఆర్మూర్ జరిగే జూనియర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు. 29,30,1డిసెంబరు తేదీల్లో నిజామాబాదులోనీ ఆర్మూర్‌లో జరిగే జూనియర్ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు వెళుతున్న కోరా ఉన్నత పాఠశాల విద్యార్థినులు యోగేశ్వరి, సాయి శరణ్యలను ఛైర్మన్ మహిపాల్రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డిలు ప్రశంసించారు. విద్యార్థులకు ఆటాలలో తగిన శిక్షణ ఇచ్చిన పి.ఇ.టి దుర్గారాజుని కోరా పాఠశాల చైర్మన్ డైరెక్టర్‌లు అభినందించారు.

## జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ను జయప్రదం చేయండి

### - కరీంనగర్ జిల్లా విద్యాధికారి సి.హెచ్ జనార్ధన్ రావు

**సూర్య కొత్తపల్లి**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్ధన్ రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కొత్తపెల్లి మండలంలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు సెయింట్ ఇంటర్నేషనల్ స్కూల్ సీబీఎస్సీ లో వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పమేళా సత్పతి కరీంనగర్ జిల్లా కలెక్టర్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంఈఓ,సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్, విద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దాం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



134వ మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం యూనివర్సిటీ ముందు ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం పులే విగ్రహం చుట్టూ పార్క్ ఐమాక్స్ లైట్లు ఆధునికరణ కొరకు నిధులు కేటాయించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని బీసీ సంఘాల పక్షాన కోరడం జరిగింది.దానికి సానుకూలంగా స్పందించి సుడా చైర్మన్ నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రాబోయే మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వరకు ఆధునికరణ చేస్తామని చెప్పడం జరిగింది. దీనికి బీసీ సంఘాలు హర్షం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కెశి పెద్ది, శ్రీధర్ రాజు, ఉమ్మడి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు ఎన్నం ప్రకాష్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, పెంట శ్రీనివాస్, రంగు సంపత్ గౌడ్, మాదాసు సంజీవ్ పాల్గొన్నారు.

### వంటనూనెల్లో అత్యుత్తమంగా ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కి

# బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కీర్తి సురేష్‌ను ప్రకటించిన బంగే ఇండియా

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్‌లో అగ్రగామి, వంటనూనెల్లో అత్యుత్తమంగా ఎంపిక అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి కీర్తి సురేష్‌ను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. ఆమె అద్భుతమైన నటనతో దక్షిణ భారతదేశపు ప్రేక్షకులతో లోతైన అనుబంధాన్ని కలిగివుంది, భారతీయ గృహాలకు నాణ్యత, పోషణ మరియు రుచిని మిళితం చేసే విశ్వసనీయ వంట నూనెను అందించడానికి ఫియోనా యొక్క మిషన్‌కు కీర్తి ప్రాతినిధ్యం వహిస్తుంది.ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దాని అధునాతన విటోప్రొటెక్ట్ ఫార్ములాతో ప్రత్యేకంగా నిలుస్తుంది, సాధారణ పొద్దుతిరుగుడు నూనెలతో పోలిస్తే ఆహారంలో 50% వరకు ఎక్కువ విటమిన్ బదిలీని అనుమతిస్తుంది. భోజనం యొక్క పోషక విలువలను పెంచడానికి జాగ్రత్తగా రూపొంది ంచబడింది, ఈ వినూత్న సూత్రీకరణ రోజువారీ వంటకాలు రుచికరమైనవి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైనవిగా కూడా ఉంటాయి.

ఫియోనా కుటుంబంలో చేరినందుకు తన గర్వాన్ని వ్యక్తం చేస్తూ, నటి కీర్తి సురేష్ ఇలా అన్నారు.మెరుగైన జీవనశైలి ఎంపికలను విశ్వసించే బ్రాండ్ అయిన ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క ముఖంగా నేను థ్రిల్ అయ్యాను. ఫియోనా యొక్క విటోప్రొటెక్ట్ ఫార్ములా పోషకాహారం, రుచి రెండింటినీ




నిర్ధారించడం ద్వారా రోజువారీ వంట కోసం ఉత్తమ ఎంపికగా చేస్తుంది. ఫియోనాతో ఈ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నందుకు నేను సంతోషిస్తున్నాను.ఈ భాగస్వామ్యం గురించి తన ఉత్సాహాన్ని పంచుకుంటూ, మిస్టర్. వినయ్ శ్రీవాస్తవ, వైస్ ప్రెసిడెంట్ , బిజినెస్ హెడ్, B2C, బంగే ఇండియా ఇలా అన్నారు.ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా కీర్తి సురేష్‌ని స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. కీర్తి యొక్క విలువలు, ఆరోగ్యకరమైన జీవనం పట్ల అంకితభావం భారతీయ గృహాలకు పోషకాహారం,నాణ్యమైన వంట పరిష్కారాలను అందించే ఫియోనా యొక్క మిషన్‌తో సజావుగా సరిపోతాయి. భారతదేశం అంతటా ఆరోగ్యం,అధిక-నాణ్యత గల వంటనూనెల కోసం ఫియోనాను అత్యుత్తమ ఎంపికగా మార్చాలనే మా లక్ష్యం ప్రేక్షకులతో ఆమెకు గల సంబంధాల ద్వారా మరింత ముందుకు సాగుతుంది. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ విభిన్న వినియోగదారుల అవసరాలను తీర్చడానికి 500ml, 1L, 5L మరియు 15L లతో సహా వివిధ ప్యాక్ పరిమాణాలలో అందుబాటులో ఉంది. కీర్తి సురేష్ దాని అంబాసిడర్‌గా, ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ భారతదేశం అంతటా వినియోగదారులతో తన సంబంధాన్ని బలోపేతం చేయడానికి సిద్ధంగా ఉంది, కుటుంబాలు ప్రతిరోజూ మరింత పోషకమైన ఎంపికలను చేయడానికి ప్రేరణనిస్తుంది.

**బంగే ఇండియా గురించి**

బంగే ఇండియా అనేది బంగే గ్లోబల్ SAలో ఒక భాగం - ఇది 200 సంవత్సరాలకు పైగా ఉన్న గ్లోబల్ అగ్రిబిజినెస్, ఫుడ్ కంపెనీ. బంగే గ్లోబల్ SA ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సేవలందించేందుకు నూనెగింజలు, ధాన్యాలను కొనుగోలు చేస్తుంది, విక్రయిస్తుంది, నిల్వ చేస్తుంది.రవాణా చేస్తుంది.డీలర్లు, వినియోగదారుల కోసం వంటల్లో వినియోగించే అత్యుత్తమ నూనె ఉత్పత్తులను ప్రాసెస్ చేస్తుంది. ఆహార సంస్థలు ఉపయోగించే పదార్థాలను తయారు చేస్తుంది.

**గమనిక:**

నియంత్రిత పరీక్ష పరిస్థితులలో FSSAI గుర్తింపు పొందిన ల్యాబ్ (సెప్టెంబర్ 2019)లో నిర్వహించిన స్వతంత్ర అధ్యయనం ఆధారంగా. ఆరోగ్యకరమైన జీవనశైలిలో భాగంగా భారతీయుల కోసం ICMR పోషక అవసరాలు 2020 మార్గదర్శకాలకు అనుగుణంగా సమతుల్య ఆహారం, సాధారణ శారీరక శ్రమను ఫియోనా సిఫార్సు చేస్తోంది. విటమిన్లు - విటమిన్లు A,D ,సహజ విటమిన్ E.

# మెగా జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలి

### - 2000 పైగా ఉద్యోగ అవకాశాలు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఫార్మా ఐటీ రంగాలకు చెందిన ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల్ని కల్పించేందుకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. డిసెంబర్ 11వ తేదీన ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ యొక్క జాబ్ మేళా కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో



నిర్వహించడం జరుగుతుందని ఇందులో 50 వరకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలు ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 2000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఇంటర్వ్యూల అనంతరం నియామక పత్రాలు అందజేస్తారని ఉత్సాహవంతులైన యువతీ, యువకులు ఈ యొక్క జాబ్, వీసా మేళా ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన యువతీ యువకులు పూర్తి వివరాలను క్యూ ఆర్ కోడ్ ద్వారా స్వయంగా పేరు నమోదు చేసుకోవాలని సూచారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘు చందర్, రాములు, ఆర్ ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

### - అధికారుల మధ్యాహ్న భోజనం విద్యార్థులతోనే కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య మల్లాపూర్**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికలు విద్యాలయంలో గురువారం ఆకస్మిక తనిఖీ చేసారు. విద్యాలయం చుట్టుపక్కల పరిసరాలను, త్రాగు నీరు, మౌలిక వసతులు, భోజనశాల, తరగతి గదులను పరిశీలించి పాఠశాల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా



సానుకూలంగా స్పందించి పనులకు సంబంధిత అంచనా వేయించి నివేదిక ఇవ్వాలని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండల అధికారుల పర్యవేక్షణ లోపంతోనే విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇక మీదట మండల అధికారులు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే మధ్యాహ్న భోజనం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఒక్కో అధికారికి ఆయా పాఠశాలలను కేటాయించి వారానికి ఒక పాఠశాలను తనిఖీ చేస్తూ వసతులు, ఆహారం, పరిశుభ్రత లను పరిశీలించి ఫోటో లు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివొ ఇంచార్జ్ డిపివొ రఘువరన్, జిల్లా విద్యాధికారి రాము, ఆర్డివొ శ్రీనివాస్, మండల తాసిల్దార్ వీర్ సింగ్, విద్యాధికారి దామోదర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది వున్నారు.



# దీక్ష దివాస్ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎల్ఏ గంగుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అలుగునూర్ లో జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమం ఏర్పాట్లను కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ పరిశీలించివారు. వీరి వెంట మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు, మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్, సుంకే రవిశంకర్, నగర మేయర్ సునీల్ రావు, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు, నగర శాఖ అధ్య క్షులు చల్ల హరి శంకర్,చల్ల మహేందర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ఎముకలు కొరికే చలిలో విద్యార్థుల చన్నీటి స్నానం

**సూర్య జగిత్యాల**

జిల్లాలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుండగా వేడి నీరు లేనిదే స్నానం చేయలేని పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూ ర్ క్యాంప్ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చలికాలంలో స్నానానికి వేడి నీరు లేక ఎముకలు కొరికే చలిలో చన్నీటి స్నానం చేస్తు న్నారు. 2017 లో ధరూర్ క్యాంపులోని ఎస్సారెస్పీ గెస్ట్ హౌస్‌లో ఈ పాఠశాల ఏర్పాటు చేశారు. 5 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు 46 మంది విద్యార్థులు ఉండగా పాఠశాలలో ప్రత్యేక తరగతి గదులు లేక, ఒకే గదిలో భోజనం, చదువు కొనసాగిస్తున్నారు. పాఠశాలకు పక్కనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఎదురుగా జిల్లా పోలీసు కార్యాలయం, వెనక వైపు కొద్ది దూరంలో కలెక్టర్ కార్యాలయం ఉండగా విద్యార్థులు ఇంతగా ఇబ్బం దులు పడుతున్నా ఎవరూ ఇటు వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ పాఠశాలను మరో చోటికి మార్చడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పాఠశాల ప్రత్యేకాధికారి తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న మహిళలు

### - అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆవేదన

**సూర్య - మానకొండూర్**

మానకొండూరు మండల కేంద్రంలో గురువారం ఇసుక ట్రాక్టర్లను మహిళలు అడ్డుకున్నారు. మానేరు వాగు నుండి వందలాది ట్రాక్టర్లు రాత్రి పగలు తేడా లేకుండా మానకొండూరు తూర్పు దర్వాజ నుంచి గ్రామంలోపల నుంచి గడి ముందు నుండి చెరువు కట్ట మీదుగా నిత్యం వందల ట్రాక్టర్లు ఓవర్ స్పీడ్ తో ఇష్టరీతిగా వెళ్తున్నాయని మహిళలు ఇసుక ట్రాక్టర్లను గడి వద్ద అడ్డుకొని ఆందోళనకు దిగారు.దుమ్ము,ధూళితో నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లె మీద నుండి రహదారి దారి ఉన్నప్పటికీ గ్రామం లోపల నుండే వెళ్లడంతో పాఠశాలకు వెళ్లే చిన్నపిల్లలు,విద్యార్థులు భయానికి గురవుతున్నారని చెప్పారు. ఎప్పుడు ఏం జరుగుతుందని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బ్రతుకుతున్నామని చెప్పారు. రాత్రులు ఒకటి రెండు అయినా కూడా ఇసుక ట్రాక్టర్లు నడుస్తూనే ఉన్నాయని, అతివేగంగా నడుపుతూ స్పీడ్ బ్రేకర్ వద్ద ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో నిద్రలో ఉన్న పిల్లలు, పెద్దలు నిద్ర నుండి ఉలిక్కిపడి లేస్తూరాని, నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని వారు ఆవేదన చెందారు.ఎన్ని సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీసు వారు స్పందించి వారికి న్యాయం చేయాలని కోరారు.



# కొత్తగూడెంలో 50 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కార్మికుల పలు సమస్యలపై డైరెక్టర్ (పి&పి)&'పా'.వేంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన కొత్తగూడెం ఇల్లెందు క్లబ్ నందు గురువారం నాడు గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వి.సీతారామయ్య ,జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్ మరియు ఇతర తొమ్మిది ఏరియాల నాయకులతో 50 వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశం లో ముందుగా సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశాన్ని ఉద్దేశించి గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని సింగరేణి సంస్థ ఉత్పత్తి మరియు ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుంది అని తెలిపారు. అదే విధముగా ఏఐటియూసి గుర్తింపు సంఘం గా ఎన్నిక అయ్యాక జరుగుతున్న మొదటి మరియు సంస్థలో 50 నిర్మాణాత్మక సమావేశం సందర్భముగా శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. అనంతరం డైరెక్టర్ (పి&పి)&'పా'.వేంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన సుహృద్భావ వాతావరణంలో ఉద్యోగుల డిమాండ్ల పై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.వివిధ అంశాలపై చర్చించడం జరిగింది.ఎన్ .సి.డబ్ల్యు.ఏ పరిధిలోకి రాని అన్ని అలవెన్సులు పెంచాలి, కార్మికులందరికీ కొత్త ఇన్సెంటివ్ పాలసీని ప్రవేశపెట్టాలి మరియు ప్లే డేస్ మరియు పిహెచ్‌డిలలో ఎన్-1 పాలసీని రద్దు చేయాలి, 2000 ర్యాంక్‌తో సంబంధం లేకుండా ప్రస్తుత మెరిట్ స్కాలర్‌షిప్ 57 స్లాట్‌లకు చెల్లించాలి మరియు మెరిట్ స్కాలర్‌షిప్‌ను రూ. 50,000/-కు పెంచాలి, కోల్ బెల్ట్ ఏరియాలో ఉన్న రామగుండంలోని మెడికల్ కాలేజీలో సింగరేణియన్లకు 25% MBBS సీట్లు రిజర్వ్ చేయాలి, కార్పోరేషన్ మెడికల్ బోర్డ్ ద్వారా అండర్ గ్రౌండ్‌కి అనర్హులుగా ప్రకటించిన మైనింగ్ సిబ్బంది, ట్రేడ్స్‌మెన్ మరియు ఈ.పి. ఆపరేటర్లు (సర్టిఫికెట్ హోల్డర్లు) కు సూటబుల్ జాబ్ అందించాలి మరియు ఉపరితలంపై తగిన పని ఇవ్వాలి, సింగరేణి లో తొలగించబడిన జే.ఎం.ఇ.టి లను మరియు ఇతరులందరిని పునరుద్ధరించాలని. ప్రైవేట్ ఏజెన్సీలకు బదులు గా, సింగరేణి లోని అన్ని క్యాంటీన్ లను నాణ్యత మరియు తగు పరిమాణంతో యాజమాన్యమే నిర్వహించాలి, క్యాంటీన్ ఖర్చు కోసం ప్రతి ఉద్యోగికి రోజుకు రూ.25/- అందించాలి, కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలి.కేడర్ స్కీమ్ మరియు ప్రమోషన్ పాలసీని సర్వే స్టాఫ్, కెమిస్ట్‌లు (క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్), ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, పారా-మెడికల్ స్టాఫ్, పిఏ లు, వర్క్‌షాప్ లలో మెల్టార్‌లుగా మరియు క్లర్క్‌లలో (2019 మార్గదర్శకాల ప్రకారం). ఈ.పి ఆపరేటర్లు సమయానుకూల ప్రమోషన్లలో పదోన్నతి కల్పించాలి.పెండింగ్‌లో ఉన్న అన్ని డిపెండెంట్ ఉద్యోగ కేసులతో సహా వంచన మరియు విజిలెన్స్ కేసులలో జప్తు చేయబడిన మొత్తాన్ని సమీక్షించి, క్లియర్ చేయాలి.మెషిన్ మైనింగ్ మరియు సెమీ మెకనైజ్డ్ మైనింగ్ విభాగాలకు ట్రేడ్స్‌మెన్ హెల్పర్‌లను కేటాయించాలి మరియు అండర్ గ్రౌండ్ నిలో ట్రేడ్స్‌మెన్ కోసం అధికార పరిధిని నిర్వచించాలి.పైన చర్చించిన అంశాలపై త్వరలో సానుకూలముగా నిర్ణయం తీసుకుంటా మని డైరెక్టర్ (పి&పి)&'పా'జి. వేంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో యజమాన్యం తరపున డైరెక్టర్ (పి&పి)&'పా' జి. వేంకటేశ్వర్ రెడ్డి, జిఎం( పర్సనల్) ఐఆర్ & పిఎం కవితా నాయుడు, జిఎం(ఐఈ) టి.సురేష్ బాబు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(యూజి మైన్స్) వై. రఘు రామి రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్‌సి కె.శ్రీనివాస రావు, ఏసిఎంఓ ఎం.ఉష, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, రాజ గోపాల్ మరియు ఇతర అధికారులు గుర్తింపు సంఘం తరపున (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామ య్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, నాయకులు వై.రాంగోపాల్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీలు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని మారేడుగొండ ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎంజెఎఫ్ ఆధ్వర్యంలో బెంచీలు వితరణ చేశారు. జోనల్ ఛైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక ఆర్థిక సహకారంతో 45 వేల రూపాయల విలువ గల 25 డెస్క్ బెంచీలను గురువారం పాఠశాలలో అందించారు. విద్యార్థుల సౌకర్యం కోసం డెస్క్ బెంచీలు అందించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్ల జానకి, జోన్ చైర్మన్ రేకులపల్లి సుష్మ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వేల్పుల రమేశ్, కార్యదర్శి బోడకుంట రాంకిషన్, ట్రెజరర్ మీసాల సత్యనారాయణ, సాదుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ జైపాల్ రెడ్డి, నిట్టూరి శ్రీనాథ్ కుమార్, మెతుకు తిరుపతి, మట్ట రాంరెడ్డి, పాంపాటి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళులు

**సూర్య, కరీంనగర్ టౌన్**



మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక సంస్థ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, న్యాయవాది, సైకాలజిస్ట్, దయాల ఓంప్రసాద్ పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బాలనర్సు, అర్చన, భార్గవి, అజయ్ తదితరులు పాల్గొని పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్నకొండ, సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

**సూర్య, చొప్పదండి**



జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ ప్రజ్ఞా పాటవ పరీక్షలు కరీంనగర్‌లో జరిగాయి. ఈ పోటీలలో చొప్పదండి మండలం అర్నకొండ ఉన్నత పాఠశాల విద్యార్థులు అరవింద్, సాయి శ్రీ హర్షిత్, శృతునిహాస్ ప్రథమ స్థానంలో రాగా రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు.అలాగే రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నర్మద అభినందించారు. అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ప్రథమ స్థానంలో రావాలని జిల్లా పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు.

## ప్రధానోపాధ్యాయునికి ఘనంగా వీడ్కోలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లి గ్రామ ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి, పదవి విరమణ పొందిన సింగని రామదాస్ ని శ్రీ నేతాజీ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఆయన పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దొంతిమదు,సూర జగన్, పంచతి బాలరాజు,రాజేందర్,వేణు గోపాల్,రాజశేఖర్, గుమ్మడి సంతోష్,వి డి సి చైర్మన్ బొంగు రాజు, మాజీ ఎంపిటిసిలు దొంతి నాగరాజు,ఉడుత రవిలు పాల్గొన్నారు.

## ఘనంగా రైతన్న పండగ సంబరాలు

**సూర్య, గంగాధర**



గంగాధర మండలంలో రైతన్న పండుగ సంబరాలను ఘనంగా నిర్వహిస్తామని గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగి రప్ప రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మార్కెట్‌యార్డులో రైతన్న పండుగ ఫ్లెక్సీ లను రాష్ట్ర ప్రభుత్వం ఆ ఆదేశాల మేరకు గురు వారం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతన్న సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దూలం.వీరేశం,ముచ్చె శంకర్, పెంచాల చందు, దికొండ మధు, గరిగంటి కరుణాకర్,పలుమారి సతీష్, మార్కెట్ కార్యదర్శి ఎ.పురుషోత్తం,సూపర్వైజర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కెజిబివి ఉద్యోగులకు మినిమం టైం స్కేలు మంజూరు చేయాలి

**సూర్య, కోనరావుపేట**



కేజీబివి, యుఆర్ఎస్, సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ (MTS) మంజూరు చేయాలని టిఎస్ యూ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని కెజిబివిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కెజిబివి సిబ్బందికి హెల్త్ కార్డ్‌లు మంజూరు చేయాలని, నైట్ వాచమన్ మరియు కేర్ టెకర్ లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కెజిబివి సిబ్బందిని బోధనేతర పనులకు వినియోగించా రదని,కెజిబివి మహిళా ఉపాధ్యాయినిలకు చైల్డ్ కేర్ లీవ్‌లు మంజూరు చేయాలని అన్నారు.మా డిమాండ్‌లను పరిష్కరించాలని లేనిచో ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయిలో ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో TSUTF మండల అధ్యక్షుడు మ్యాక వెంకటేశం, కెజిబివి స్పెషల్ ఆఫీసర్ ఇందిర, కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ నెట్ బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

- ఎమ్మెల్యే సత్కారం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు నేషనల్ నెట్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారు.ఎంపికైన విద్యార్థులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్‌లో చదువుతున్న విద్యార్థులు జాతీయ నెట్ బాల్ పోటీలకు ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సోషల్ వెల్ఫేర్‌లో ఉన్న మిగతా విద్యార్థులు కూడా రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా ప్రభుత్వ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు పెద్ద పీట వేస్తామన్నారు. విద్యార్థులు చదువులలో రాణించడమే కాకుండా క్రీడా రంగంలో కూడా రాణించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుంటి స్వరూప శ్యాంకుమార్, సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ సత్యనారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా కేజీబీవీ ఉపాధ్యాయుల నిరసనలు

**సూర్య, రామడుగు/కరీంనగర్ ప్రతినిధి**



వేతనం అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ పిలుపుమేరకు గురువారం జిల్లాలోని కేజీబీవీ, యుఆర్ఎస్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసినట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,ప్రధాన కార్యదర్శి కె జావేద్‌లు తెలిపారు.పాఠశాలల్లో వార్డెన్ పోస్టులు భర్తీ చేయాలని,కేర్ టేకర్లను, హెల్త్ సూపర్వైజర్‌లను నియమించి బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.చాలీచాలని జీతాలతో తమ జీవితాలను ఏళ్ళ తరబడి నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం తమ గోడును పట్టించుకోలేదని కనీసం ప్రజా ప్రభుత్వంలోనైనా తమ సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ సిబ్బందికి కార్తీక మాస వనభోజనాలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల జీవిత భాగస్వాములతో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమము సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ ఆదేశాను సారము గురువారం కరీంనగర్ - 1, 2 డిపోలలో ఉద్యోగులకు వారి జీవిత భాగస్వాములతో కలిసి వన భోజనాల కార్యక్రమము కరీంనగర్ - 1 డిపో మేనేజర్ ఐ. విజయ మాధురి, కరీంనగర్ -2 డిపో మేనేజర్ వి. మల్లయ్య ఆధ్వర్యములో నిర్వహించడము జరిగింది.ఈ కార్యక్రమానికి రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల నిర్వహించటం వల్ల ఉద్యోగులలో నూతన ఉత్సాహము పెంపొందుతుందని అన్నారు.అనంతరం రెండు డిపోలలో ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలలో స్వయంగా పాల్గొని ఉద్యోగులలో నూతన ఉత్సాహాన్ని కలిగింపజేశారు.ఈ కార్యక్రమములో డిపో సూపర్వైజర్లు పి. విజయలక్ష్మి, తిరుపతి పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామి

## - కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

దాన్యం ఉత్పత్తిలో భారత దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, తెలంగాణలో ప్రస్తుతం రైతుల పండుగ నడుస్తుందని కాల్వ శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, డైరెక్టర్లు పేర్కొన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రం దాన్యం ఉత్పత్తి లో దేశంలోనే అగ్రగామిగా ఉన్నందున మనందరం గర్వపడాలన్నారు. అలాగే అర్హులైన పేద, మధ్య తరగతి రైతులకు ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఏక కాలంలో రూ రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులకు ఆనందాలు పంచడం తో రైతన్నల కుటుంబాల్లో చిరునవ్వులు వెల్లి విరుస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం 28, 29 30 లలో "చలో మహబూబ్ నగర్"



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ప్రదర్శనలు ఏర్పాటు చేసిందని,ఈ కార్యక్రమమునకు రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా ఆధునిక వ్యవసాయ విధానాలను తెలుసుకొని, పాటించి అధిక ఉత్పత్తి, తక్కువ ఖర్చు,నాణ్యమైన పంటలు పండించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో PACS మరియు IKP ఆధ్వర్యంలో మొత్తం 30 కేంద్రాలలో ధాన్యం (సన్నం దొడ్డు) రకాలు సేకరించబడుతున్నాయని,సన్న రకానికి క్వింటాలుకు రూ 500 బోనస్ రైతుల ఖాతాలో జమ చేయబడుతున్నాయన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలకు మార్కెటింగ్ శాఖ తరపున కవర్లు, మాయిచ్చర్ మీటర్స్, ఎలక్ట్రానిక్ వేయింగ్ స్కేల్స్, ప్యాడి క్లీనర్స్, husk removers, కాలిపర్స్ యంత్రాలు సప్లై చేయడం జరిగిందన్నారు. శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ కి 2023, 24 సంవత్సరం ఆదాయ రూ 147.98 లక్షలని, 2024 -25లో ఇప్పటివరకు రూ.50.38 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కమిటీ సభ్యులు ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేణ సదయ్య, మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్, నార్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# చేతి వృత్తుల వారికి వరం లాంటిది పీఎంవిశ్వకర్మ యోజన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతి, కుల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని డాటా ప్రో శిక్షణ కేంద్ర నిర్వాహకులు అన్నారు. కరీంనగర్ పట్టణ ఏడో డివిజన్ బిజెపి నేత తోట సాగర్ ఆధ్వర్యంలో గురువారం రోజున విశ్వకర్మ యోజన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న దాటా ప్రో మేనేజర్ మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు చేసే, చేతివృత్తుల్లో పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం పి.ఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ పథకంతో అనేక ఉన్నాయన్నారు. గురు శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పనిచేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. చేతి పనులవారు, కళాకారులు



చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్తో అనుసానిందించడం ఈ పథకం యొక్క మరొక ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ఇందులో తొలత 18 సాంప్రదాయ వృత్తుల కు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపిర్లు, కాళ్లు అల్లేవారు, సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి బేసిక్ అడ్వాన్స్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ట్రైన్లకు రోజువారిరూ .500ఆర్థిక సాయం అందుతుందని, పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి రూ .15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత రూపాయలు లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5% వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఈ శ్రమ్, ఆయుష్మాన్ భారత్ పథకాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.

## అధికారుల పర్యవేక్షణ లేమితో హాస్టళ్లలో దారుణాలు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ తో పాటు గురుకులాల హాస్టల్ వసతి గృహాల్లో విద్యార్థులు తినే ఆహారం పై సంబంధిత శాఖ అధికారులతో పాటు వార్డెన్ల పర్యవేక్షణ పూర్తిగా కరువైందని జనతాదళ్ ( సెక్యులర్) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులు తినే ఆహారం సరిగా లేక అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ఇటీవల మధ్యాహ్న భోజన విద్యార్థులతో పాటు గురుకులాల్లో విద్యార్థులు కూడా అస్వస్థతకు గురై చనిపోవడం జరిగిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్ల తో పాటు శాఖాపరమైన అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యం వల్ల మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు పది లక్షల చొప్పున నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని నిర్లక్ష్యం వహించిన హాస్టల్ బాధ్యుల పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు సంధ్యేల వెంకన్న, కుక్కమూడి రాజేష్ కుమార్, బొనగిరి వెంకటేష్, ఆడికే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను సందర్శించిన డిఐఈఓ

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి. జగన్ మోహన్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జూనియర్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతులు జరుగు తున్న తీరు పట్ల ఆయన విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించిన సూచనలు చేసి టాపర్స్ కు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు. కళా శాలలోని ఫిషరీస్ విద్యార్థులు తయారు చేసిన అక్వేరియంను ఆయన ప్రారంభించారు. విద్యా సంవత్సరం విజయవంతంకు గాను అధ్యాపకులతో చర్చించి తగు మార్గదర్శకాలు తెలిపారు. వృత్తి విద్యా విద్యార్థులకు సంబంధించిన ఆన్ జాబ్ ట్రైనింగ్ క్షేత్రస్థాయి పరిశీలన చేసి వారికి ట్రైనింగ్ చేయడం వల్ల మీకు మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. ఈ కళాశాల ప్రిన్సిపాల్ వి. ఆంజనేయ రావు, అధ్యాపకులు తులసీదాస్, మురళి మోహన్, చందర్, వాసుదేవరావు, విజేందర్ రెడ్డి, రాజశేఖర్, వెంకటరమణ, వనమాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ట్యాంక్‌లు అందచేసిన లయన్స్ క్లబ్

**సూర్య చొప్పదండి**



లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ఆధ్వర్యంలో చొప్పదండి లోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం 2 వాటర్ స్టోరేజ్ ట్యాంక్‌లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా 320జి రెండవ ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం, ట్రస్ట్ అధ్యక్షులు పెద్ది లక్ష్మి కాంతం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి, పర్మనెంట్ ప్రాజెక్టు లయన్స్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ చొప్పదండి ద్వారా నిరుపేద విద్యార్థులకు విద్య కొరకు, వారి పాఠశాలలో అవసరం ఉన్న సమస్యల ను తీరుస్తామని తెలిపారు. హెచ్ ఎం వైద్యుల రాజిరెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్ సెక్రటరీ కొల్లూరి జితేందర్, కోశాధికారి వల్లాల జగన్, లయన్స్ క్లబ్ కోశాధికారి తౌడుపునూరి సత్య నారాయణ, కొల్లూరి ఆనందం,వల్లాల కృష్ణహరి, తాటికొండ శ్రీనివాస్,తౌడుపునూరి లక్ష్మయ్య,దూస రాము,తాటిపెల్లి అంజయ్య, సిరిపురం రాజు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోనీ జువ్వాడి భవన్‌లో గురువారం మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకల నర్సయ్య, ఎం ఏ నయిం, పోతుగంటి శంకర్ గౌడ్, చిట్యాల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్, తెడ్డు విజయ్, పసుల కృష్ణ ప్రసాద్, సదులవెంకటస్వామి, బోయిని నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

### - పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య-కోరుట్ల**



కేంద్రప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని, పాత పెన్షన్ పథకంను పునరుద్ధ రణకు పీ.ఎఫ్.ఆర్.డి.ఎ చట్టాన్ని రద్దు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా రాష్ట్రం లో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరుతూ తీర్మానం చేశారు. అనంతరం కేంద్రం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి, అనే డిమాండ్ పై హరి ఆశోక్ కుమార్ ప్రసంగించారు. ఈ నెల 20 నుంచి డిసెంబర్ 26 వరకు కొనసాగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ భృతి గా ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ పై ఆదాయపు పన్ను రద్దు చేయాలన్నారు.పదవీ విరమణ చేసిన ఉద్యోగులను, ఉపా ధ్యాయులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని కోరుతూ తమ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గత పదేళ్లుగా ప్రధాన మంత్రి, కేంద్ర ఆర్థికమంత్రి లకు పోస్టు కార్డుల ద్వారా వినతులు రాసి పంపిస్తున్నావ ఎన్నారు.ఢిల్లీ వెళ్లి పలు మార్లు జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసి కేంద్ర మంత్రులను కలిసి ఆదాయపు పన్ను రద్దు చేయాలని కోరామన్నారు. కోరుట్ల పెన్షనర్స్ డివిజన్ శాఖ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేది రాజ్ మోహన్,కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫో ద్దీన్, జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, వేల్ముల ప్రకాశ్ రావు,చిలుక గంగారాం,సాబితలి,రాజయ్య,మల్కయ్య,లక్ష్మీ కాంతం,శ్రీరాములు,కతలపూర్,మేడిపల్లి,కోరుట్ల మండలాల పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ భవన నిర్మాణానికి రూ 50 లక్షల నిధులు మంజూరు

## హర్షం వ్యక్తం చేసిన మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని తాహసిల్దార్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నూతన భవన నిర్మాణానికి రూ 50 లక్షల నిధులు మంజూరు చేయించారు. మండల కేంద్రంలో ని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ విశ్రాంతి గదిలో తహసిల్దార్ కార్యాలయాన్ని అరకొరగా కొనసాగిస్తున్నారు. తాహసిల్దార్ కార్యాలయ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు భయం గుప్పిట్లో నిధులు నిర్వహిస్తున్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు పలుమార్లు కార్యాలయంలోని




రిజిస్టర్లు తడిసిన సందర్భాలు ఉన్నాయి. అదే కాకుండా కార్యాలయం నుండి వర్షపు నీరు పోవడంతో అధికారుల విధులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇటీవల ఎమ్మెల్యే, కలెక్టర్ వేర్వేరుగా కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో కార్యాలయ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించాలని అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు విన్నవించారు. మండల ప్రజల విన్నపం మేరకు పంచాయతి రాజ్ శాఖ నిధుల నుండి రూ 50 లక్షలు నిధులు మంజూరు చేయించినట్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తెలిపారు. ప్రజల అధికారుల విన్నపాన్ని దృష్టిలో ప్రజల సౌకర్యార్థం అడగగానే స్పందించి నూతన తాహసిల్దార్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్షకు మండల ప్రజల తరపున మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ మండల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

**సూర్య కరీంనగర్ టౌన్**

ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన పైన ప్రభుత్వ స్పందించాలని కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోజురోజుకు మధ్యాహ్న భోజన వికటించి అస్వస్థతకు గురై ప్రాణాలు వదులుతున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం చాలా బాధాకరమని తెలియజేశారు. మధ్యాహ్న భోజనం కిందట




విద్యార్థులకు కనీసం పౌష్టిక ఆహారం అందించడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల పిల్లలు మాత్రమే ప్రభుత్వం ఎందుకు ఆ విద్యార్థులపై చిన్న చూపు అని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యల వలయంగా మారుతున్నాయి కనీసం మరుగుదొడ్లు, స్కావెంజర్లు, త్రాగునీరు ఇలా అనేక సమస్యలు ఉన్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని అన్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి అని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్ జిల్లా ఉపాధ్యక్షులు ఇషాక్ జిల్లా కమిషన్లో గట్టు ఆకాష్, రాకేష్, సందేశ్ నాయకులు పవన్, విశ్వక్ శివ ఉదయ్, వరుణ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాచనపల్లి గ్రామంలో డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 124 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 6 గురు జ్వర పీడితులకు ఆర్డిటి కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించారు. 5 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ల్యాబ్ కి పంపించారు. అదే విధంగా పాపక్కపల్లి గ్రామంలో డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి 69 మంది గ్రామసులకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ముగ్గురు జ్వర



పీడితులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ రెండు గ్రామాలలో వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత డ్రైడే లపై అవగాహన కల్పించారు. మహిళలకు ఆరోగ్య మహిళా ప్రోగ్రాం పై అవగాహన కల్పించారు. దోమల నివారణ, అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామస్తులకి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేష్ కుమార్, ఫర్హానుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్స్ సదానందం, కుసుమ కుమారి, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు సావిత్రి, రమ, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, నరేందర్ రెడ్డి, ఆశా కార్యకర్తలు రమాదేవి, కవిత, లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్వహించి పిల్లల జీవితాలు నాశనం చెయ్యొద్దు

## - ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు

**సూర్య, లింగంపేట్**

బాల్య వివాహాలు నిర్వహించి పిల్లల జీవితాలను నాశనం చేయొద్దని లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు అన్నారు.ఆమె గురువారం లింగంపేట్ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామంలో తల్లి దండ్రులు పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్ల చేయడం తో శారీరకంగా ఎదగకుండా గర్భం దాల్చడం వలన రక్తహీనత ప్రసవశంలో సమస్యలు ఇతర ఆరోగ్య సమస్యకు గురి అయ్యే ప్రమాదం ఎక్కువ ఉందని పేర్కొన్నారు.వివాహం వల్ల చదువు మధ్యలో ఆగిపోవడం భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం జరుగుతుందన్నారు.చిన్న వయసులోనే కుటుంబ బాధ్యతలు మానసిక సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. అభివృద్ధికి అంతరాయం విద్యావంతులుగా ఎదుగక పోవడం,కుటుంబ కలహాలు జరుగుతాయని అన్నారు.బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు గురించి వారికి అవగాహన కల్పించారు.బాల్య వివాహం అనేది అమ్మాయిల జీవితం నాశనం ఒక సమస్యని అన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇతరులతో బాల్యవివాహాలు చేయకుండా నివారిస్తూ అడ్డుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కిట్స్ లో ఏఐ పై వర్క్ షాప్

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏఐ ఇన్ వెబ్ డెవలప్ మెంట్ ఫ్రమ్ ఆటోమేషన్ టు ఇన్నోవేషన్ అనే అంశంపై వర్క్ షాప్ గురువారం ప్రారంభమైంది. ఈ వర్క్ షాప్ లో కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ మాట్లాడుతూ నేటి కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఎంతో ప్రాముఖ్యత కలిగిందని అన్నారు. కంప్యూటర్ సైన్స్ లో ఎన్నో కొత్త రకాల టెక్నాలజీస్ వస్తున్నాయని, విద్యార్థులు వీటన్నిటి గురించి అవగాహన ఏర్పరుచుకోవాలని, ఇలాంటి వర్క్ షాప్ ద్వారా ఈ టెక్నాలజీని నేర్చుకొని తమ సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకొని ఉద్యోగాలను సాధించేందుకు సన్నద్ధం అవ్వాలని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఈరోజు అన్ని రంగాలలో వినియోగిస్తున్నారని, దీనిని విద్యార్థులు కూడా నేర్చుకొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ్యపతి మేజర్ డాక్టర్ కె. రవీంద్ర బాబు మాట్లాడుతూ వర్క్ షాప్ ను కిట్స్ సైబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రెనో విజన్ కంపెనీ నుండి నిపుణులను రప్పించామని, వారి ద్వారా విద్యార్థులకు వెబ్ డెవలప్ మెంట్ నందు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా వాడాలో నేర్చుకుంటారని, దాని ద్వారా ఉద్యోగ అవకాశాలు పెంపొందించుకుంటారని అన్నారు. ఈ వర్క్ షాప్ లో కో ఆర్డినేటర్ బి. యాకుబ్, జి. దీపక్, నిపుణులు ఓబులయ్య, శ్రావణ్య, స్ఫూర్తి, నారాయణ స్వామి, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ సీనియర్ అధ్యాపకులు రఘు, పవన్, మమత, భారతి, ఇతర అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లలితాపూర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవాలు

**సూర్య-మానకొండూర్**



మానకొండూర్ మండలం లలితపూర్ గ్రామంలో గురువారం వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ భూలక్ష్మి, మహాలక్ష్మి, సహిత నాభిశిల బొడ్రాయి, ప్రతిష్టాపన ఘనంగా జరిగింది.నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో పూజారులు వేదమంత్రాల మధ్య పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. లలితాపూర్‌లో జరుగుతున్న ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అర్చకులు బొడ్రాయి పవిత్రతను, ప్రతిష్టాపన ఆవశ్యకాన్ని వివరించారు. ప్రతిష్టాపన పూర్తయ్యాక నిత్య పూజలు చేయాలని సూచించారు.మహిళలు భక్తి శ్రద్ధతో తయారు చేసిన బోనాలను పసుపు, కుంకులతో అలంకరించి, నెత్తిన పెట్టుకొని డప్పు చప్పులతో ఊరేంపుగా తీసుకెళ్లి పోచమ్మ దేవాలయం చుట్టు ప్రదక్షణలు చేసి నైవేద్యం సమర్పించారు.గ్రామ పురోహితులు దేవరాజు అఖిలేష్ శర్మ మాట్లాడుతూ భూదేవి, శ్రీదేవి అమ్మవార్లు గ్రామంలోని ప్రతి ఒక్కరిని చల్లగా చూస్తారని, అమ్మవార్ల ఆశీస్సులు ప్రతి కుటుంబం పై ఉంటాయని తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరి పాడిపంటలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.వేముగంటి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రతిష్టాపనలో మాజీ సర్పంచ్ మర్రి కొండయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వెల్మారెడ్డి రాంరెడ్డి, వేముగంటి ప్రసాద్ రావు, బల్ల క్రిష్టయ్య, మర్రి శ్రీనివాస్, సామకూరి నరసింహారెడ్డి, మర్రి ఓదెలు, పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు, పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వనభోజనాలు

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి గ్రామ రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో తంగ ళ్ళపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆవరణలో, రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించిన విధంగా కార్తీకమాసంలో తులసీ దామోదరుల కళ్యాణం నిర్వహించి కార్తీక వనభోజనాలు నిర్వహించారు.

# రైతు పండగ మహా సభను విజయవంతం చేయండి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్**

**సూర్య ధర్మపురి:**

ఈనెల 28, 29, 30 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ నందు జరుగు రైతు పండగ మహాసభను విజయవంతం చేయాలని ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ కోరారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటి యార్డునందు చైర్ పర్సన్ లావణ్య లక్ష్మణ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పండగ కార్యక్రమమును అమిస్తాపూర్, మహబూబ్ నగర్ జిల్లాలో ఈ నెల 28 నుండి 30 వరకు మూడు రోజులపాటు వ్యవసాయ ప్రదర్శనలు జరుగునని తెలిపారు. 30న సాయంత్రం రైతు పంగడ మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని రైతులు ఇట్టి మహా సభని విజయవంతం చేయాలని కోరారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే



మన తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. నియోజికవర్గంలో ఇప్పటికే 80% రైతులకు ఇప్పటికే ఋణ మాఫీ చేసి ఆనందాలు పంచామన్నారు. మిగిలిన 20% రైతులకు ఋణ మాఫీ అయ్యే విధముగా ధర్మపురి శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు తమ ధాన్యాన్ని విక్రయి%శీ%చాలని, ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నరకాలకు రూ. 500 బోనస్ కూడా రైతులకు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతు బరోస కూడా త్వరలో జమ చేయడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రైతుల సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం సాయ శక్తుల కృషి చేస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సంబంధిత అధికారులు పని చేయాలని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటిలో పని చేస్తున్న హమాలీలకు, చాట వారికి యునిఫాం దుస్తులను పంపిణి చేసారు. ఈ సమావేశములో వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, పాలకవర్గ సభ్యులు గంధం రాజయ్య, వాంకుదోత్ గీతాంజలి, రఫియోదిన్, ఎన్నం మధుకర్ రెడ్డి, ఏనుగు జోగి రెడ్డి, రామడుగు రవి, దైత శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి మైలారపు భూమన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి నిర్వహణ..

**సూర్య బీర్కూరు**



బీర్కూరు మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో గురువారం రోజు మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ అణగారిన సమాజ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## అమ్మవారికి మొక్కులు

**సూర్య ఎల్లారెడ్డి**



స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు,రాష్ట్ర క్యాబినెట్లో మంత్రి పదవి రావాలని ,గురువారం కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు మేఘవత్ సంతోష్ నాయక్, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు నాగం శ్రీనివాస్ మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల వన దుర్గ మాతను మొక్కుకోవడం జరిగిందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, మంత్రి పదవి వస్తే నియోజకవర్గం అంతా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## బడుగు బలహీనవర్గాలకు దిక్సూచి జ్యోతి రావు పూలే

**- బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేశ్ గౌడ్**

**సూర్య - కథలాపూర్**



బడుగు బలహీనవర్గాలకు దిక్సూచి బడుగు బలహీనవర్గాలకు ఆశా జ్యోతి మహాత్మ జ్యోతి రావు పూలే అని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగ%శీ%ల్ల రమేశ్ గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో జ్యోతి రావు పూలే వర్ధంతి ని పురస్కరించుకొని బడుగు బలహీనవర్గాల ఆద్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన బలహీన వర్గాల కోసం ఎంతో చేశారని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు.ఈ సందర్భంగా బిసి మండల నాయకులు కాసారం సతీష్ గౌడ్, నల్లగొండ హరీశ్,మైస శ్రీధర్, నరేష్, వెంకటేష్, జంగా రంజిత్, బోదాసు గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**సూర్య పెగడపల్లి**



ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలకు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు.
మండలంలోని నామాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తండ్రి ఇనుగండ్ల మల్లారెడ్డి,కట్కం వెంకటవ్వ, శాల పల్లి గ్రామానికి చెందిన పొన్నం చంద్రయ్య, చెల్లోజి సత్యం, పలు అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట తెలంగాణ పౌర సరఫరాల సంస్థ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి, ఉప్పులాంచ లక్ష్మణ్, బాల్సాని శ్రీనివాస్ గౌడ్, సాయిని రవికుమార్, రాజశేఖర్ గౌడ్, పెద్ది సంతోష్, మడిగేల తిరుపతి, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణ పై రైతులకు అవగాహన కార్యక్రమం

**సూర్య మల్యాల ..**



మండలంలోనిఓబులాపూర్ గ్రామంలో మట్టి ఆరోగ్య పత్రం (ఎస్ హెచ్ సి) పథకం కింద మట్టి నమూనాలు సేకరించడానికి మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ గురువారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి 2024 సంవత్సరంలో గాను ఓబులాపూర్, నూకపల్లి, రామన్నపేట, సర్వాపూర్, రాజారాం మ్యాడంపల్లి గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందన్నారు ప్రతి ఐదు ఎకరాలకు ఒక మట్టి నమూనా తీసుకోవడం జరుగుతుంది ఈ మట్టి నమూనాను ఎం ఎస్ టి ఎల్, హైదరాబాదు ల్యాబ్ నకు పంపడం జరుగుతుంది. కావున ఆయా గ్రామాల రైతులు విధిగా వ్యవసాయ విస్తరణ అధికారికి తమ పొలం నందు మట్టి నమూనాను సేకరించడానికి సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి ఎన్ కారుణ్య కుమార్ రైతులు తదితరులుపాల్గొన్నారు

## ప్రభుత్వ మార్కెట్ లోనే వరి ధాన్యం విక్రయించాలని

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్.**

**సూర్య మెట్పల్లి:-**



రైతులు పండించిన వరి ధాన్యం ను ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ప్రజా పాలన మొదటి సంవత్సరం సందర్భంగా రైతు పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం రైతులతో మాట్లాడుతూ. మార్కెట్ యార్డు లో ఇప్పటివరకు దొడ్డు రకం ధాన్యం 10 వేల క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. వేంపేట్ లో సన్నారకం వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని సన్నారకం ధాన్యాన్ని మార్కెట్ లో విక్రయించి 5 వందల రూపాయల బోనస్ పొందాలని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 18 వేల కోట్ల రుణమాఫీ జరిగిందని. 30వ తేదీ లోపు రెండు లక్షల రూపాయల లోపు రుణం ఉన్నవారికి రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని త్వరలో రైతులందరికీ రుణ మాఫీ జరుగుతుందని తెలిపారు. ఈనెల 28, 29, 30 వ తేదీలలో రైతు పండగ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు అందే భవిత రాణి, గోరుమంతుల ప్రవీణ్ కుమార్, సంగు గంగాధర్, మానాల లింగారెడ్డి, పుల్లూరి నవీన్ కుమార్, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఆపరేటర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 నుండి 30 వరకు రైతు పండుగ కార్యక్రమం

**సూర్య ఇబ్రహీంపట్నం**

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇబ్రహీంపట్నం నందు ప్రజా పాలన ప్రథమ సంవత్సరం సందర్భంగా తేదీ 28 నుండి 30 వరకు రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతులు పండించిన సన్నవడ్లకు 500 బోనస్ చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని మార్కెట్ యార్డుకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి మార్కెట్ అభివృద్ధికి సుమారు 100 లక్షలతో ప్రణాళికలను పంపించడం జరిగింది. మార్కెట్ యార్డ్ కు సరుకులు తీసుకువచ్చిన రైతులకు అన్ని విధాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోరిగం రాజుతో పాటు ఉపాధ్యక్షులు ఎలాల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దూదిగం గంగాధర్ మరియు పాలకవర్గ సభ్యులు బాస శ్రావణ్, గుమ్మల రమేష్, తిప్పిరి అశోక్, బొల్లవేణి శంకర్, దామెర శ్రీనివాస్, నాయకులు సుగుణాకర్ రావు, రాజేష్, కాట దశరథ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## గాంధీభవన్లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**



గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గురువారం గాంధీ భవన్లో ఏర్పాటుచేసిన సమావేశం కు ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా శాసన మండలి ఎన్నికల పై చర్చించారు మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలతో, డీసీసీ అధ్యక్షులతో సమావేశంలో పాల్గొన్నన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇన్చార్జి దీప దాస్ మున్షీ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , శ్రీధర్ బాబు , కొండ సురేఖ డీసీసీ కైలాస్ శ్రీనివాస్ , సహచర ఎమ్మెల్యే లు పాల్గొన్నారు

## ఫోక్సో చట్టం క్రింద ఒకరిపై కేసు నమోదు

**సూర్య కామారెడ్డి**

ఫోక్సో చట్టం క్రింద మోసం చేసిన వ్యక్తిపై బుధవారం రాత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.... రామారెడ్డి గ్రామానికి చెందిన మార్కంటి రాజకుమార్ 30 సంవత్సరాల యువకుడు అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను సంవత్సర కాలంగా ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పి, శా రీరకంగా వాడుకొని, ఇప్పుడు సంబంధం లేదని, పెళ్లి చేసుకోనని మోసగించాడని బాలిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. సిఐ రామన్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉప్లూర్ గ్రామంలో ఘనంగా గ్రామ దేవతలకు బోనాల సమర్పణ

**సూర్య కమ్మర్పల్లి**

ఉప్లూర్ గ్రామంలో నూతనంగా నిర్మించి ప్రతిస్థాపించిన గ్రామ దేవతలైన పెద్ద పోచమ్మ,మహాలక్ష్మి అమ్మ వార్లకు గ్రామంలో బోనాలు సమర్పించడానికి గ్రామంలో మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి బోనాలు సమర్పించారు, ఈ సందర్భంగా పోతారాజుల గావు పడుతూ ఆట పాటలతో పూజలు చేస్తూ దేవతల గొప్ప చరిత్రను వివరిస్తూ డప్పుల వారి నృత్యాలతో ఊరేగింపులతో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షుడు సోమా దశరథ్, గ్రామ కమిటీ సభ్యులు బద్దం రమేష్,సుంకరి విజయ్,బోనాగిరి రాజేశ్వర్,సాంబారు అశోక్,చింతకుంటా శ్రీనివాస్, నరేంధర్, చిన్నయ్య, మరియు పోతారాజుల ప్రమోద్,అవినాష్,జలందర్ ,అశ్వపతి ,మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కార్మికుల సమస్యల పరిష్కారంలో ఐఎన్టీయూసీ ముందంజ

**-ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కార్మికుల సమస్యల పరిష్కారంలో ఐ ఎన్ టి యు సి యూనియన్ ముందుజలో ఉందని ఆర్జీ-3 ఐ ఎన్ టి సి ఉపాధ్యక్షులు కోటా రవీందర్ రెడ్డి అన్నారు.ఏ.ఎల్.పి లో పిట్ కార్యదర్శి మందల కొమురయ్య ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ద్వారక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సింగరేణి కార్మికులకు యూనియన్ ఎలక్షన్ల ముందు చేసిన వాగ్దానం ప్రకారం ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ బోర్డ్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్, కార్మిక సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, అదేవిధంగా మంత్రివర్యులు శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కార కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అన్ఫిట్ అయినా కార్మిక పిల్లలకు సింగరేణిలో చేరే వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు వయసు పెంచడం జరిగిందని అన్నారు. గోదావరిఖనిలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించడం జరిగిందని, ఓపెనింగ్ సిద్ధంగా ఉందని,రెండు గుంటల ఇంటి స్థలంతో పాటు ఇన్కమ్ టాక్స్ లో పెరిక్స్



మీద టాక్స్ రద్దు చేసే విషయం జనక్ ప్రసాద్ సిఎం దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. మంత్రివర్యులు శ్రీధర్ బాబు చొరవతోని సెంటినరీ కాలనీ నుండి గోదావరిఖని వరకు ఫోర్ వే రోడ్డు, అదేవిధంగా సెంటనరీ కాలనీలో నీటి కొరకు కార్మికులు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని పోతన కాలనీ నుండి సెంటనరీ కాలనీ వరకు అడిషనల్ గా పైప్ లైన్ రూ.9 కోట్లతో వేయడం జరుగుతుందన్నారు. జీఎం స్ట్రక్చర్ సమావేశంలో నిర్ణయించిన విధంగా ఏ ఎల్ పి నుండి 150 మంది జనరల్ మజ్దూర్లను ఆర్జీ త్రి ఏరియాకు బదిలీ మీద పంపడం జరుగుతుందని అన్నారు.సెంట్రల్ కార్యదర్శులు గడ్డం తిరుపతి యాదవ్ జీఎం స్ట్రక్చర్ సమావేశంలో చర్చలు జరిపిన విషయాలు వివరించారు. కష్టపడి పని చేస్తున్న కార్మికులకు ప్రమోషన్స్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు, కార్మికులు పడుతున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పెద్దలు జనక ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్తున్నామని చెప్పారు. సీ అండ్ ఎండీ కి లేఖ ద్వారా ఐఎన్టీయుసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు కార్మికులకు రావాల్సినటువంటి ప్రమోషన్స్, కార్మికులు నివసిస్తున్నటువంటి ఏరియాలలో రోడ్లు, నీటి వసతి, తోపాటు మౌలిక వసతులన్నీ ఇంప్లిమెంట్ చేయాలని కోరినట్లు జీఎం కమిటీ మెంబెర్ ఎల్లంకి. రామారావు తెలిపారు. కార్మికులు పడుతున్నటువంటి ఇబ్బందులను టాయిలెట్స్, ఆరో వాటర్ ప్లాంట్ తో పాటు మాలిక వసతులని ఏర్పాటు చేయాలని జిఎం స్ట్రక్చర్ మీటింగ్లో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ సాయి కృష్ణ అసిస్టెంట్ ఫీట్ కార్యదర్శులు మెడగాని వెంకటేష్,సర్వన్, నాయకులు జుబేర్,నరేందర్, ప్రేమ్,రాజు,వెంకటేష్, సతీష్,అంజి,ఇంద్రసేనారెడ్డి,సంపత్, శంకర్ దయాల్ శర్మ ,కృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## గోశాల నిర్వహణకు దాతలు ముందుకు రావాలి..

**సూర్య మెట్పల్లి:-**

పట్టణంలోని ఆర పేట శివాలయం వద్ద గోశాల నిర్వహణకు దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ, విశ్వహిందు పరిషత్, బజరంగ్ దళ్ సభ్యులు కోరారు. గురువారం శివాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. గోశాల షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆలయ కమిటీ కొంత డబ్బులతో గోశాల నిర్వహించేందుకు షెడ్డు నిర్మాణాన్ని చేపట్టిందని. గోశాల నిర్వహణకు దాతలు ముందుకు రావాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరశెట్టి అరుణ్ కుమార్, గట్టడి విజయ్, పోహార్ తుకారాం, మధు, మట్టి భాస్కర్,ఎనుగందుల హనుమాన్లు, గుంటుక గంగాధర్,తోపారపు నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబాపూలే సిద్ధాంతాలను కొనసాగించాలి.

**- మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్**

**సూర్య మెట్పల్లి:-**



న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 134 వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.మహాత్మ జ్యోతిబాపూలే దేశంలో మొట్టమొదటగా ప్రజలకు చదువులు నేర్పించిన మహానుభావుడని అతని ఆశలను కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటస్వామి, రాజ్ మహమ్మద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, దయాకర్ వర్మ, హఫీస్,శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, లక్ష్మణ్, రాజారాం, మహేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## జీవో 317 ద్వారా స్థానికత కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి.

**సూర్య బుగ్గారం**



జీవో317 ద్వారా స్థానికత కోల్పోయినఉపాధ్యాయులందరికీ స్థానిక జిల్లాలకు పంపించే విధంగా ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రోజు స్థానిక బుగ్గారం మండలం లో వివిధ పాఠశాలలను సందర్శించి టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ కమిటీ నివేదిక సమర్పించి చాలా కాలం అవుతున్నప్పటికీ తదనుగుణమైన ఉత్తర్వులు వెలువడని కారణంగా 317 ఉత్తర్వుల బాధితులు తీవ్ర నిరాశతో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణ కు కావలసిన మౌలిక వసతుల కల్పన , నిర్వాహకులకు అవగాహన కల్పించడం ద్వారా సమర్థవంతంగా నిర్వహించుటకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గజబీంకార్ గోవర్ధన్ , రాష్ట్ర కన్వీనర్ దాసరి భీమన్న, మండల బాధ్యులు చింతల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ కాస్ట్ లకు షావెల్, డంపర్ ఆపరేటర్లు గుండెకాయ లాంటివారు

**-ఓసీపీ-3 ఉద్యోగులకు నగదు పురస్కారాలు**

**-ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి లో ఓపెన్ కాస్ట్ లకు షావెల్, డంపర్ ఆపరేటర్లు గుండెకాయ లాంటివారని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 లో అక్టోబర్ నెలలో అత్యధిక ట్రిప్పులు సాధించిన రిలే-ఏ షావల్, డంపర్ ఆపరేటర్లకు నగదు బహుమతులు అందజేసే కార్యక్రమాన్ని ఓసిపి-3 కృషి భవన్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై నగదు బహుమతులు అందజేశారు. ఉత్తమంగా పని చేసిన ఉద్యోగులను సంస్థ ఎప్పుడు గుర్తిస్తుందని, ఇప్పుడు నగదు పురస్కారాలు అందుకున్న వారు ఎక్కువ మిగతా తక్కువ అన్న భావన లేకుండా, ఈ ప్రోత్సకాల వల్ల మిగతా ఉద్యోగులలో పోటీతత్వం అలవడి పని చేయడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ఉద్యోగులందరు కలిసి కట్టుగా ప్రాజెక్టుకు కేటాయించిన లక్ష్యాలను రక్షణతో సాధించాలని ఆయన కోరారు. విధి నిర్వహణ కు వచ్చేటప్పుడు ఇంటి వద్ద నుండి గాబరాగా రాకుండా సమయాని కంటే ముందుగానే ఇంటి వద్ద నుండి బయలుదేరి గనులకు వద్దకు వచ్చే విధంగా చూసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. ఈకార్యక్రమములో ప్రాజెక్ట్ అధికారి సుంకర. మధుసూదన్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డీజీఎం(పర్సనల్) %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం ఐఈడీ మురళీకృష్ణ, అఫిషియేటింగ్ గని మేనేజర్ పాపయ్య, షిఫ్ట్ ఇంచార్జ్ అడిషనల్ మేనేజర్ కె.లక్షన్ రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, షిఫ్ట్ ఫిట్ సెక్రెటరీ సదయ్య, ఇతర అధికారులు, రిలే ఏ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మందుల దుకాణం డీలర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎ వో

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పోతారం గ్రామంలోని పెస్టిసైడ్ దుకాణం డీలర్ పై గురువారం మండల వ్యవసాయాధికారి యోగిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మందుల దుకాణంలో బిల్ బుక్, రిజిస్టర్ లేవని, మందులకు సంబంధించి ఎటువంటి పిసి లు లేకపోవడంతో అతనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 15 రోజుల పాటు మందులను అమ్మరాదని నోటీసు ఇచ్చిన తెలిపారు.

## మహిళా ఉద్యోగులు పదోన్నతులు పొందవచ్చు

**-ఎస్.ఓ.టూ జీఎం రఘుపతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హోదాలలో పనిచేస్తూ, పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా ఎస్వోటుజీఎం గుంజపడుగు రఘుపతి అన్నారు. రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-2 ఉపరితల గనిలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు గురువారం సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి, ఆ హోదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు.ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 10 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనంతో పాటు, భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా.వెంకటరమణ, ఐఈడీ డీజీఎం కాలేపు.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, సంక్షేమాధికారి బండి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించడానికి వినూత్న కార్యక్రమాలు ఉపయోగపడతాయి

**- ఆర్డిఓ శ్రీనివాస్**

**సూర్య మెట్పల్లి:-**



విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వినూత్నమైన కార్యక్రమాలు ఉపయోగ పడతాయని మెట్పల్లి ఆర్డిఓ శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఆయన సందర్శించి. విద్యార్థులు చేసిన వివిధ రకాల వంటకాలను రుచి చూశారు. కళాశాలలో ఇలాంటి వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లను ఆర్డిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ లో మూడు రోజులపాటు రైతు పండగ కార్యక్రమం

**సూర్య మల్యాల**

ప్రజా పాలన ప్రథమ సంవత్సరము సందర్భంగా మల్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మూడు రోజులపాటు రైతు పండగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లేశ్వరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల నుండి దాన్యం సేకరణ మల్యాల మార్కెట్ యార్డులో పి ఎ సి ఎస్ కేంద్రం ద్వారా ఇప్పటివరకు దొడ్డు రకం 12720 క్వింటాల్లు కొనుగోలు చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధాన్యం కొనుగోలులో ప్రత్యేక చర్య తీసుకుని గతంలో లాగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు భరోసా కల్పించింది. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులందరికీ ఆనందాలు పంచింది. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థాయిలో ఉందన్నారు ఈ కార్యక్రమంలో%నావీజ% సెక్రెటరీ వరలక్ష్మి సూపర్వైజర్ శ్రీదేవి, జగదీష్, తక్కలపల్లి సింగిల్విండో చైర్మన్ తోట్ల చంద్రశేఖర్, మ్యాక లక్ష్మణ్ అగంతం వంశీ శనిగరపు తిరుపతి దేవయ్య గౌడ్ రైతులు తదితరులుపాల్గొన్నారు.



# ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామిగా తెలంగాణ

## - రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం- మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు

**సూర్య - సుల్తానాబాద్**



ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకాష్ రావు మాట్లాడుతూ ఈ నెల 28,29,30 తేదీలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం "చలో మహబూబ్ నగర్" వ్యవసాయ ప్రదర్శనలు, బహిరంగ సభ తో రైతు పండుగలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ఏకకాలంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల రైతన్నల కుటుంబాలలో చిరునవ్వులు వెల్లవిరుస్తున్నాయని పేర్కొన్నారు. ఆధునిక వ్యవసాయ విధానాలను పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తి తీసుకు రావాలని రైతులను కోరారు. ఇప్పటి వరకు సిసిఐ ద్వారా 7,139 క్వింటాళ్ల పత్తి కొనుగోళ్ళు చేసి రూ.లు 5,36.92,419/- పత్తి రైతులకు చెల్లింపులు జరిపినట్లు తెలిపారు. సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ పరిధిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో 34 కేంద్రాల్లో, ఐకెపి ఆధ్వర్యంలో 11 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని, సనాతకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు వందల రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. 2024-25 సం. నాకు గాను మార్కెట్ కమిటీ ఆదాయం 2కోట్ల 80 లక్షలను ప్రభుత్వం నిర్ణయించిందని, నవంబర్ 2024 వరకు కోటి 70 లక్షల ఆదాయం వచ్చిందని అన్నారు. మండలంలోని రైతులు "చలో మహబూబ్ నగర్" కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎన్. మనోహర్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లో మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించడాం జరిగింది. మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి పురస్కరించుకుని రామగిరి మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న గారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే ఆశయ సాధనకు ఉద్యమిద్దామని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-3 ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి,రామగిరి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోశం, రామగిరి మండల ప్రచార కన్వీనర్ ముస్త్యల శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, ఐఎన్టీయూసీ నాయకులు సందేల కుమార్, వెంకటేష్,పీవీ గౌడ్, శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైధం వరప్రసాద్, ఇర్ల రాజయ్య, గ్యాస్ రవీందర్ రెడ్డి,ఒర్రె సది,గాజుల భూమయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**బీ.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో...**

మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతి సందర్భంగా రామగిరి మండల బీ.ఆర్. ఎస్ పార్టీ అధ్యక్షులు శెంకేశి రవీందర్ ఆధ్వర్యం లో సెంటినరీ కాలని లో పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాపురబోయిన భాస్కర్,గాజుల ప్రసాద్,అసం తిరుపతి,దేవ శ్రీనివాస్,దామెర శ్రీను,ఇజ్జగిరి సాకేత్,మగ్బుల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల తీరు పరిశీలన

### -ట్యాబ్ లో వెంటనే ఎంట్రీ చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ధర్మారం మండలంలోని మల్లాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురు వారం మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ సందర్శి ంచారు. సన్నరకాలను గుర్తించే పరికరాలు అన్ని కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. ఏవైనా అనుమానాలుంటే ఏఈవో ను సంప్రదించి గ్రెయిన్ కాల్లిపర్ పరికరంలో చూసి రైతులకు అవగాహన వారు కల్పిస్తారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఒకే అన్న తర్వాత మిల్లంప్ల ఏమైనా ఇబ్బంది పెడితే వాటిని పరిష్కరించే బాధ్యతను సైతం ఏఈవో లకే అప్పగించారు. కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లు కు తరలించాలని,మిల్లర్లు దిగుమతి చేసుకోనట్లయితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కొను గోలు చేసిన ధాన్యం వివరాలను ఏ రోజుకారోజు టాబ్లో నమోదు చేసి రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చూడాలన్నారు.



## రైతు పండగ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి...

### - మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్

**సూర్య బోయినపల్లి**



కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన తెలంగాణ రాష్టం లో అధికా రంలోకి వచ్చి ఏడాది కాలం లో ప్రభుత్వం చేసిన 2 లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండుగ ను మన పండుగ తెలంగాణ రాష్ట్ర పండగ గా బోయినపల్లి మండలం లో ప్రతి గ్రామంలో రైతులు ఘనంగా నిర్వహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ బాబు, మెరుపుల మహేష్, గంగిపెల్లి లచ్చయ్య పాల్గొన్నారు..

## అసభ్య పదజాలం తో విమర్శించే సంస్కృతి బీజేపీ కి లేదు

### - బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి

**సూర్య కరీంనగర్ ప్రతినిథి**

రాజకీయ విమర్శల విషయంలో అసభ్యపదజాలంతో విమర్శించే సంస్కృతి బీజేపీ కి గానీ పార్టీ కార్యకర్తలకు గానీ ఉండదని బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకులైనటువంటి, ఇందిరా గాంధీ,సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను సోషల్ మీడియా వేదికగా అసభ్య పదజాలంతో దూషించిన క్రమంలో తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కేతిరెడ్డి అంజిరెడ్డి పై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైన విషయంలో కొన్ని పత్రికల్లో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఖండించారు. వ్యక్తిగత అభిప్రాయం తో వీడియో ను పోస్టింగ్ చేసిన అంజిరెడ్డి కి బీజేపీ తో సంబంధం లేదనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గమనించాలని కోరారు. విమర్శలనేటివి సభ్య సమాజం గౌరవించేలా ఉండాలే గానీ వ్యక్తిగత అభిప్రాయలతో ముడిపడి దూషించే విధంగా ఉండొద్దని ప్రకటనలో పేర్కొన్నారు. సరైన సమాచారం తెలుసుకోకుండా కేవలం బీజేపీ పార్టీ మీద, కార్యకర్తలపై బురదజల్లే విదంగా ఎమ్మెల్యే కార్యాలయం నుండి బీజేపీ పార్టీ ని ఉద్దేశించి ప్రకటన విలువరించడం అవగాహనారాహిత్యానికి నిదర్శనమన్నారు. కేసు నమోదు విషయంలో మీడియా లో విషయాన్ని సోషల్ మీడియా లో వైరల్ చేసుకుంటూ బీజేపీ ని, కొంతమంది నాయకులను టార్గెట్ చేసేలా పోస్టింగ్ లు చేయడం లో వారి విచక్షణ కు వదిలేస్తున్నట్లు పేర్కొన్నారు. అంజిరెడ్డి పోస్టింగ్ విషయంలో స్పందించిన మండల పోలీస్ యంత్రాంగం సోషల్ మీడియా లో అత్యుత్సాహం తో, ప్రతిపక్ష పార్టీ లపై దుష్ప్రచారం చేసే వారిపై కూడా నిఘా పెట్టి పోలీస్ వారి చిత్తశుద్ధి ని చాటుకోవాలని కోరారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్ చంద్ర, బిజెపి నాయకులు తిరుపతిరెడ్డి, అరుణ్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య విగ్రహా ఆవిష్కరణ కు తరలిరావాలి

### - జిల్లా కురుమ సంఘం విద్య కమిటీ అధ్యక్షులు.పోలే శ్రీనివాస్.

**సూర్య, ఇల్లంతకుంట.**

డిసెంబర్ 1 న మండలంలోని పొత్తూరు గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలిరావాలని గ్రామ కురుమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, నిర్మాణ దాత,జిల్లా కురుమ సంఘం విద్య కమిటీ అధ్యక్షులు పోలే శ్రీనివాస్ (న్యాయవాది)గురువారం ప్రకటనలో తెలుపుతూ కోరారు. గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా పనిచేసిన రాహుల్ హెగ్డే దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని అందించగా, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కరణ, పకృతి రిసార్ట్ ఏ సి గదులు, ఓపెన్ థియేటర్ %డ%స్విమ్మింగ్ పూల్ మిని బాంకెట్ హాల్ ల ప్రారంభోత్సవ కార్యక్రమం వుంటుందని తెలిపారు. రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు,ఎమ్మెల్సీ యేగ్గే మల్లేశం,ప్రభుత్వ విఫ్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పి చైర్ పర్సన్ తుల ఉమ, తదితర ముఖ్య నేతలు హాజరువతున్నట్లు తెలిపారు. మాజీ ప్రజా ప్రతినిధులు, మేధావులు, యువకులు, కుల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు,సభ్యులు, ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొరారు.

## 30 న పౌరహక్కుల దినోత్సవం

### - తహసీల్దార్ వాసంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెంచికల్ పేట్ గ్రామము లోని ఎస్.సి. కాలనీ లో ఈ నెల 30వ తేదీన(శనివారం) ఉదయము .11.00 గంటలకు "పౌర హక్కుల దినోత్సవం" ను జరుపబడునని కమాన్ పూర్ తహసీల్దార్ ముస్త్యాల వాసంతి తెలిపారు. షెడ్యుల్డ్ కులములు, షెడ్యుల్డ్ తెగల జాతులపై అంటరానితనం నిర్మూలన దినోత్సవం జరుపుతున్నట్లు ఆమె తెలిపారు. ఇట్టి కార్యక్రమములో పెడ్యుల్డ్ తెగల జాతులపై గ్రామము లో అంటరానితనం, దేవాలయము లోనికి ప్రవేశము, హెూటల్ లలో రెండు గ్లాసుల పద్ధతి, ప్రభుత్వ కొళాయిల వద్ద ఏవేని అస్పృశ్యత మొదలగు వాటిని నిర్మూలి ంచుటకు పౌర హక్కుల దినోత్సవము జరుపబడును. కావున ఇట్టి పౌర హక్కుల దినోత్సవం నకు అందరూ సకాలములో హాజరు కావాలని కోరారు.

## గోలేటి కి ఆర్ టీ సి బస్సు సౌకర్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**



గోలేటి-మంచిర్యాల మద్య ఆర్ టీ సి బస్ సేవలను బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ ఆర్ టి సి అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. గోలేటి గ్రామ ప్రజలు, సింగరేణి ఉద్యోగుల అబ్యర్థన మేరకు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ఆర్ టి సి అధికారులతో మాట్లాడి ఉదయం, సాయంత్రం మంచిర్యాల్ గోలేటి మద్య బస్సు సౌకర్యానికి చొరవ చూపారు. ఉద్యోగులు, గోలేటి మరియు పరిసర గ్రామాల ప్రజలు, ఉద్యోగులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఆర్ టి సి ఆదిలాబాద్ ఆర్ యం.తొలోమాన్, మంచిర్యాల డిపో డియం.జనార్దన్ లకు ఉద్యోగులు, అధికారులు కృత్షతలు తెలిపారు.

## బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతీరావు పూలె

### - మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతల వల్ల అన్నిరకాలుగా అణచివేత గురైన బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు జ్యోతీరావు పూలే అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు. పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ వివక్షకు వ్యతిరేకంగా పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం జ్యోతీరావు పూలే తెగించి పోరాడారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చేసిన కృషి ఎంతో ఉదాత్త మైనదని ఆయన పేర్కొన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన భూమిక పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.

# టీ బీసీ జేఏసీ,సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు.

**సూర్య జగిత్యాల**



టీ బీసీ జేఏసీ,తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు సందర్భంగా టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు,సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, టీ బీసీ జేఏసి,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయా సంఘాల ప్రతినిధులు నివాళులర్పించారు.పది మంది నిరుపేద వృద్ధులకు చలికాలం దృష్ట్యా స్వేట్టర్లు,దుప్పట్లు అందించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పదేళ్ళ నుంచి బీసీ సంఘాలు ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు పార్లమెంట్ లో పెట్టడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించాలని,బీసీ లకు అట్రాసిటీ చట్టం వర్తింప జేయాలని, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పూలే స్పూర్తితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీ బీసీ జేఏసి ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు, పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, జర్నలిస్టు దూడం శ్రీశైలం, బీసీ జేఏసి జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, మహిళా జేఏసీ జిల్లా నాయకురాళ్ళు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,వివిధ సంఘాల ప్రతినిధులు పి.అశోక్ రావు,సత్యనారాయణ,యాకూబ్ ,కిషన్ రావు,సూర్యనారాయణ,విట్ఠల్, గంగాధర్, బక్కశెట్టి లక్ష్మి,విజయ, సింగం పద్మ, తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్,కేటీఆర్ లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు.. తోట ఆగయ్య

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి కెసిఆర్,కేటీఆర్ లను ఇష్టం వచ్చినట్లు రేవంత్ రెడ్డి తిడితే తప్పులేదుకాని కేటీఆర్ మాట్లాడితే తప్పేంటని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ నేడు సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రంలో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.తెలంగాణ కోసం ఉద్యమించిన కెసిఆర్ గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నేడు జరిగే తెలంగాణ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.నేడు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగే వివిధ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కేసిఆర్ దేనని అలాంటి నాయకున్ని పట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు.ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి అసభ్య పదజాలంతో కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులను విమర్శించడం వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.ముఖ్యమంత్రి మాట్లాడిన తీరును బట్టి కేటీఆర్ స్పందించారని మొదట ముఖ్యమంత్రిని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు.ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక పవనాలు విస్తున్నాయని,కాంగ్రెస్ నాయకులు దిగజారుడు మాటలు మాట్లాడితే ప్రజలు చిదరించుకొని తన్ని తరిమే పరిస్థితి వస్తుందని అన్నారు.ఇంకొకసారి కెసిఆర్,కేటీఆర్ లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు.

# గొట్టె భూపతి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి గొట్టె శాంత ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ గురువారం కరీంనగర్లో పరామర్శించారు. గొట్టె భూపతి తో పాటు, ఆయన కుమారుడు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, సృజన్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. శాంత మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఇటీవల ఆమె అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా వారి వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, కట్టంగూరి రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో భరోసా ఇస్తోంది

**- ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 33 మందికి దాదాపు 10 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో భరోసా ఇస్తున్నదన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు లబ్దిదారులకు ఆయా గ్రామాల్లో చెక్కులు అందచేశామన్నారు.కష్టకాలంలో తోడుగా వారికి డబ్బులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్ కొట్టె అశోక్, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, చిలుక సంజీవ్, మారం శ్రీనివాస్ యాదవ్, తోడేటి డేవిడ్, కొత్తూరు శంకరయ్య, అడ్డగుంట శంకరయ్య, విద్యాసాగర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన మంత్రి చిత్రపటాన్ని పెట్టాల్సిందే

**- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫోటోను ఎలాగైతే పెట్టారో అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను కూడా అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాలను తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం లో పర్యవేక్షకులు శ్రీనివాస్ లకు గురువారం అందించారు. ముఖ్య మంత్రి ఫోటో లను పెట్టినట్లుగానే ప్రధాని ఫోటోలను పెట్టాలని పేర్కొన్నారు.చట్టాలను గౌవించడం తో పాటుగా రాష్ట్ర, దేశ ముఖ్యమైన నాయకులను గౌరవించుకోవడం ప్రజల యొక్క భాధ్యతగా పేర్కొన్నారు.జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కానుగంటి మధుకర్ రెడ్డి,సుద్దాల సతీష్,పున్నం అంజయ్య, బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి హుజురాబాద్ లో రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు

**- డీఈవో జనార్దన్ రావు**

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 29వ తేదీ నుండి డిసెంబర్ ఒకటో తేదీ వరకు హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల హాకీ పోటీలు ప్రారంభం కానున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ పోటీల ఏర్పాట్లను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 68వ రాష్ట్రస్థాయి అండర్ 14 బాల బాలికల క్రీడోత్సవాల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. క్రీడాకారులకు వసతి కల్పించిన పాఠశాలలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భోజన వసతి కల్పించే ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. క్రీడాకారులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు హుజురాబాద్ ఎస్జీఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, పిడి రవికుమార్, చిరుత శ్రీనివాస్, అనిల్, భాగ్యలక్ష్మి, రేణుక, శేఖర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలో ఎంపికైన లింగంపేట్ మైనార్టీ పాఠశాల విద్యార్థులు

**సూర్య,లింగంపేట్**



జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీలో గురువారం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులలు రాష్ట్ర స్థాయిలో ఎపిక కావడంతో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి దయానంద వారిని అభినందించారు. మండల స్థాయిలో నిర్మించిన చెకుముకి పోటీలో ప్రథమ స్థానం నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయిలో ఎంపికైన రాహుల్ 10వ తరగతి, అబ్దుల్ రెహమాన్ 9వ తరగతి, ముఖేష్ 8వ తరగతి, విద్యార్థులు కామారెడ్డి జిల్లా స్థాయి చెకుముకి సంబరాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లింగంపేట్ మైనార్టీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎంపిక క్షావడం పట్ల విద్యాశాఖ అధికారి రాజు హర్షం వ్యక్తం చేశారు. ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్నారు.తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడంతో ఆర్ఎల్సి కిరణ్ గౌడ్, ప్రిన్సిపాల్ వెంకట్ రాములు,పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేశారు. చెకుముకి పోటీలో రాష్ట్ర స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని అన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

**- రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**సూర్య కామారెడ్డి**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితురాలు సంతోషిని (38) హైదరాబాదులోని కిమ్స్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని రక్తదాత మురికి వంశీకృష్ణ తొమ్మిదవ సారి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని సకాలంలో రక్తాన్ని అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలని అన్నారు. గతంలో కూడా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి మానవత్వాన్ని చాటిన రక్తదాత వంశీకృష్ణకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు.రక్తదాతలు వంశీకృష్ణ ను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.

# లింగంపేట ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్

**సూర్య,లింగంపేట్**




లింగంపేట ఎస్సైగా సుధాకర్ గురువారం 28 న బాధ్యతలు చేపట్టారు.లింగంపేట ఎస్సై పోస్టు ఖాళీగా ఉండడంతో నిజాంసాగర్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా విధులు నిర్వహించిన సుధాకర్ బదిలీపై వచ్చి లింగంపేట్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు.